RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 16 సెప్టెంబర్ 2025 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:90

# జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నాం

వార్తా 2 లో












తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ గారికి శుభాకాంక్షలు













డా॥ ఆర్వల్లి శ్రీనివాస్ వంజరి
గోషామహల్ కాంగ్రెస్ నాయకులు

ప్రజాబలం

16 సెప్టెంబర్ 2025 మంగళవారం


# హిందూత్వ సంస్థలపై ఎందుకంత ఆక్రోశం

'క్రైస్తవులకూ తప్పని వేధింపులు' అంటూ ఆగస్టు 15న రాజ్‌దీప్ సర్దేశాయి రాసిన వ్యాసంలో హిందుత్వ సంస్థలపై వ్యతిరేక పైత్యం పరాకాష్ఠకు చేరింది. "నరేంద్ర మోదీ ప్రధాని అయినప్పటి నుంచి భారతీయ ముస్లింల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై 'పలువురు' ఆక్షేపిస్తున్నారు" అని ఆయన చెప్పడంలో పెద్ద తిరకాసే ఉంది. ఈ 'పలువురు' ఎవరు? ఇస్లామిక్ ఉగ్రవాదులను నెత్తిన పెట్టుకొని, లౌకికవాద ముసుగును తగిలించుకొని, హిందువుల సంప్రదాయాలను, హిందుత్వ సంస్థలను అకారణంగా, అసందర్భంగా, అనవసరంగా దెప్పిపొడిచే 'హిందూ వ్యతిరేక హిందువులు' అని చెప్పుకోవచ్చు.వ్యాసంలో 'సంఘ పరివార్ తీవ్రవాదులు' అనే పద ప్రయోగం చేయడం వెనుక రాజ్‌దీప్ సర్దేశాయికి జాతి వ్యతిరేక సంస్థల ప్రోత్సాహం ఉందన్న విషయం అర్థమవుతున్నది. వాస్తవంగా హిందూత్వ సంస్థల కార్యకర్తలు హింసావాదులైతే– ఈ దేశంలో ప్రజాస్వామ్యం నడిచేది కాదు. దేశంలో వరదలు, భూకంపాలు, ప్రకృతి వైపరీత్యాలు, యుద్ధాలు సంభవించినప్పుడు ప్రతిఫలాపేక్ష లేకుండా సేవలు అందించేది ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలే. వారిని దూషించేవారు మాత్రం దేశ ప్రజలకు అవసరం వచ్చినప్పుడు పారిపోయి, దాక్కుంటారు.బలవంతపు మత మార్పిడి, అమ్మాయిల అక్రమ రవాణా అనే ఆరోపణలతో కేరళకు చెందిన ఇద్దరు 'నన్స్'ను ఛత్తీ?స్‌గఢ్ ప్రభుత్వం అరెస్ట్ చేసిన విషయంలో ఈ దేశంలో క్రైస్తవ రాజకీయాల లాబీ బలంగానే పనిచేసింది. వారికి బెయిల్ ఇప్పించడంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, కేరళ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ ప్రధాన పాత్ర పోషించారు. బీజేపీ ఈ సందర్భంలో పూర్తి సంయమనంతో వ్యవహరించిందని అర్థం చేసుకోవాలి తప్ప, పెడర్థాలు ఎందుకు? ఈ దేశంలో క్రైస్తవ మతమార్పిడి వెనుక క్రైస్తవ దేశాల కుట్రలు, లౌకికవాద ముసుగు వేసుకున్న హిందూ రాజకీయ నాయకుల దౌష్ట్యపు ఆలోచనలు లేవని ఎవరైనా చెప్పగలరా? క్రైస్తవంలోని ఆధ్యాత్మిక ఆలోచనల ప్రేరణతోనే హిందువులు క్రైస్తవంలోకి మారుతున్నారని చెబితే, అది అతిశయోక్తి అవుతుంది. ఇదే వాస్తవమైతే ఇస్లాం మతస్థులు కూడా కన్వర్ట్ కావాలి కదా.

భారత రాజ్యాంగం మత స్వేచ్ఛ కల్పించింది కానీ, –ఇతర మతాలపై దుష్ప్రచారం చేసి, ప్రలోభాలతో, మాయ మాటలతో వేరొక మతం వారిని తమ మతంలోకి మార్చుకొని సంఖ్య పెంచుకోవాలనే వెసులుబాటుకు మన రాజ్యాంగంలో చోటు లేదు. అంబేద్కర్ మరణానికి ముందు అంటే 1956లో బౌద్ధ మతంలోకి మారేటప్పుడు దేశంలో ప్రభావవంతంగా ఉన్న క్రైస్తవాన్నో, ఇస్లామ్‌నో ఎందుకు ఎంచుకోలేదు? ఈ విషయం గురించి మన దేశంలోని స్వయం ప్రకటిత మేధావులు అనేక కట్టుకథలు చెబుతారు. వాస్తవం ఏమిటంటే%–% ఈ రెండు మతాల నిజస్వరూపం ఏమిటో అంబేద్కర్‌కు బాగా తెలుసు.ముస్లిం మత పెద్దలు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనకుండా, క్రైస్తవ మత పెద్దలు నిర్వహించే క్రిస్మస్ వేడుకల్లో మోదీ పాల్గొన్నారని చెప్పడం వెనుక వ్యాసకర్త దురుద్దేశం అర్థమైంది. బీజేపీ మాతృ సంస్థ ఆర్‌ఎస్‌ఎస్ అధ్యక్షులు మోహన్ జీ భగవత్ ఇటీవల ఢిల్లీలో 60మంది ఇమాముల సమావేశంలో పాల్గొన్నారు. రామ మందిరం ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆల్ ఇండియా ఇమామ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాసీని హిందుత్వ సంస్థలు స్నేహపూర్వకంగా ఆహ్వానించాయి. మోదీ ప్రధానిగా మొదటి టర్మ్‌లో పాకిస్థాన్‌ను సందర్శించి, అప్పటి ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంటికి వెళ్ళి ఆయన తల్లికి పాద నమస్కారాలు చేసి వచ్చారు. సంస్కారవంతులకు మాత్రమే ఈ వాస్తవం బోధపడుతుంది.

దేశ జనాభాలో క్రైస్తవులు కేవలం 2.3శాతం మంది మాత్రమే అని చెప్పడం పచ్చి అబద్ధం. ఈ దేశంలో క్రైస్తవులు చర్చిలో ఒక పేరు ప్రభుత్వ లెక్కల్లో మరొక పేరుతో కొనసాగుతారు. ఈ దొంగలెక్కలను పరిగణనలోకి తీసుకుని క్రైస్తవుల జనాభా 1971లో 2.6శాతం ఉంటే నేడు 2.3శాతం ఉందని రాజ్‌దీప్ సర్దేశాయి బుకాయిస్తున్నారు. ఈ దేశంలో ముస్లింలు, క్రైస్తవులు మతపరంగా సంఘటితంగా ఉంటూ, రాజకీయ పార్టీల పైన తమ ప్రభావాలను చూపుతూ, తమ మత వ్యూహాలను చక్కగా అమలు చేస్తున్నారు. కులాల, వర్గాల, ప్రాంతాల, భాషలవారీగా విడిపోయిన హిందువులు అని పిలవబడే మెజారిటీ సమూహమే నేడు శక్తి హీనంగా ఉంది. తమ మతాచారాలను, సంప్రదాయాలను, దేవీ దేవతలను దూషించే వాళ్లను నెత్తిన పెట్టుకోవడం వీరి సహజ నైజంగా మారిపోవడం దురదృష్టకరం!

# జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నాం

## అక్రిడిటేషన్ పాలసీపై యాక్షన్ ప్లాన్

## జర్నలిస్టుల సమస్యలపై మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష

హైదరాబాద్ : గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డ్ లు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో హెూమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐ%౮%పిఆర్ స్పెషల్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్‌వో జి. మల్సూర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్‌ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటుందని, ఇందుకోసం హై పవర్ కమిటీని కూడా పునరుద్ధరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జి.ఓ. జారీచేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు.

అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమిటీని కూడా పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు.

జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు.

అక్రిడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్ సైట్ ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు. జర్నలిస్టులకు అవార్డులను పునరుద్ధరించాలని ప్రెస్ అకాడెమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గారి విజ్ఞప్తి పట్ల మంత్రి గారు సానుకూలంగా స్పందించారు.

ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సి.ఇ.ఓ. ఉదయ్ కుమార్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సినిమాల తయారీ ఇక సులభతరం – ఎఫ్.డీ.సి చైర్మన్ దిల్ రాజు





హైదరాబాద్,సెప్టెంబర్ 15 : తెలంగాణా రాష్ట్రంలో సినిమాల చిత్రీకరణ, సినిమాల చిత్రీకరణలకు కావాల్సిన పలు అనుమతులు, సినిమా థియేటర్ ల నిర్వహణకు పొందాల్సిన అనుమతులు, సినీ రంగాభివృద్ధికి కావాల్సిన అనుమతులన్నీ ఒకే విండో ద్వారా పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్ రూపొందిస్తోంది. ఈ సులభతర అనుమతులపై రూపొందిస్తున్న ప్రత్యేక వెబ్ సైట్ 'ఫిలిమ్స్ ఇన్ తెలంగాణ" పై నేడు సంబంధిత శాఖలు, ఫిలిం ఇండస్ట్రీ ప్రతినిధులతో ప్రత్యేక వర్క్–షాప్ జరిగింది. బేగంపేట్ లోని టూరిజం ప్లాజా లో జరిగిన ఈ వర్క్ షాప్ కు తెలంగాణా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, తెలంగాణ ఎఫ్.డీ.సీ మేనేగింగ్ డైరెక్టర్ సి. హెచ్ ప్రియాంక, టూరిజం కార్పొరేషన్ ఎం.డీ వల్లూరు క్రాంతి లతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, రాష్ట్ర చలన చిత్ర పరిశ్రమ ప్రతినిధులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఎఫ్.డీ.సి చైర్మన్ దిల్ రాజు మాటల్లాడుతూ, రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రకాల చేయూతనిస్తున్నారని, ఈ సదావకాశాన్ని సినీ పరిశ్రమ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సినీ నిర్మాతలు కేవలం స్క్రిప్ట్ తో వస్తే వారి సినిమా నిర్మాణానికి కావాల్సిన షూటింగ్ లొకేషన్లు, వారికి వివిధ శాఖలనుండి కావాల్సిన అనుమతులు, సినీ నిర్మాణానికి సంబందించించిన సాంకేతిక విభాగాలు, టెక్నీషియన్లు,హైదరాబాద్ తోపాటు రాష్ట్రంలోని వివిధ నగరాల్లో అందుబాటులో ఉన్న హెూటళ్లతో పాటు సంపూర్ణ సమాచారంతో ఈ వెబ్ సైట్ రూపొందిస్తున్నామన్నారు. ఒక విధంగా చెప్పాలంటే, ఈవిధమైన సౌలభ్యం మొట్టమొదటిసారిగా తెలంగాణా లో మాత్రమే రూపొందిస్తున్నామని దిల్రాజు అన్నారు. దీనితోపాటు, సినిమా థియేటర్ల నిర్వహణకు కావాల్సిన బీ–ఫామ్ జారీ విధానాన్ని కూడా ఆన్లైన్ ద్వారా పొందే సులభతరం విధానాన్ని ప్రవేశపెడుతున్నామని పేర్కొన్నారు. సినిమా థియేటర్ల నిర్వహణకు ఇప్పటివరకు నగరాల్లో అయితే సంబంధిత పోలీసు కమీషనర్లు, జిల్లా కేంద్రాలు, పట్టణాల్లో అయితే ఆయా జిల్లాల అడిషనల్ కలెక్టర్లు జారీ చేసేవారని, ఇకనుండి ఈ అనుమతులన్నింటినీ ఆన్లైన్ విధానం ద్వారా జారీచేయడానికి రాష్ట్ర ప్రభుత్వ హెూమ్ శాఖ తో చర్చించి విధి విధానాలు రూపొందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ వెబ్–సైట్ రూపకల్పన కు సంబంధించి తగు సలహాలు, సూచనలు ఇవ్వాల్సిందిగా చిత్ర పరిశ్రమ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులను ఆయన కోరారు. ఈ వెబ్ సైట్ ను పూర్తి స్థాయిలో రూపొందించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి లతో ప్రారంభిస్తామని తెలియచేసారు.

# చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేక పూజలు






**చార్మినార్ ప్రజాబలం ప్రతినిధి:** టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తైన సందర్భంగా చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు కొప్పుల ప్రవీణ్, అల్లం భాస్కర్, చాంద్రాయ నగుట్ట, బహదూర్‌పుర నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ నగేష్, రాజేష్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు పెట్ల బూర్జు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో పాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముజీఫ్ షరీఫ్ ప్రత్యేకంగా పాల్గొన్నారు.టీపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్ మరిన్ని పదవులు అధిరోహించాలని, పార్టీకి మరింత బలాన్ని చేకూర్చాలని కాంగ్రెస్ శ్రేణులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# తురకపాలెంలో యురేనియం అవశేషాలు గుర్తింపు

గుంటూరు, సెప్టెంబర్ 15, గుంటూరు జిల్లాలోని తురకపాలెంలో వరుస మరణాలతో జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం దీనిపై ఫోకస్ చేసింది. చెన్నైలో చేసిన టెస్టుల్లో యురేనియం ఉన్నట్లు గుర్తించారు.ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లాలోని తురకపాలెంలో రెండు నెలల్లో ముప్ఫయి మందికి పైగా మరణించడానికి గల కారణాలు ఒక్కొక్కటి వెలుగు చూస్తున్నాయి. అయితే తురకపాలెంలో మరణాలకు ఒక ఆర్ఎంపీ ఇచ్చిన మందులు, ఇన్ ఫెక్షన్లు కారణమయి ఉండవచ్చని ఆ దిశగా విచారణ సాగింది.

ఆ ఆర్ఎంపీని అదుపులోకి తీసుకుని విచారించారు. ఆర్ఎంపీ నిర్వహిస్తున్న క్లినిక్ ను కూడా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సీజ్ చేశారు. అయితే తాజాగా తురకపాలెంలో మరణాలకు, అనారోగ్య సమస్యలకు యూరేనియం అవశేషాలు కలిసిన నీరు తాగడం వల్లనేనంటూ మరో అధ్యయనంలో వెల్లడి కావడం విశేషం. గ్రామంలో అందరికీ రక్త పరీక్షలు నిర్వహించారు. వాటిని ల్యాబ్ కు పంపించారు. అంతేకాదు నీరు, మట్టి నమూనాలను కూడా సేకరించి పరీక్షల కోసం ల్యాబ్ కు పంపారు. అయితే నీటి నమూనాలు మాత్రం చెన్నై ల్యాబ్ కు పంపారు. ఈ ల్యాబ్ నుంచి రిజల్ట్ వచ్చినట్లు సమాచారం. అందులో తురకపాలెంలో ఉన్న నీటిలో యురేనియం అవశేషాలు వెల్లడయినట్లు తెలిసింది.తురకపాలెం గ్రామం చుట్టూ అనేక క్వారీలు ఉన్నందునఅక్కడ క్వారీ గుంతల్లో నీటిని ప్రజలు వినియోగిస్తున్నందున ఈ మరణాలు, తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తినట్లు తెలిసింది. స్ట్రాన్షియం అనే పదార్థంతో పాటు ఈకొలి బాక్టిరియా కూడా నీటిలో ఉన్నట్లు కనుగొన్నారని చెబుతున్నారు. అలాగే గ్రామంలో వివిధ ప్రాంతాల్లో నీటి నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపారు. కానీ ఒక్క చోట తప్ప మిగిలిన చోట్ల ఎక్కడా బాక్టీరియా ఆనవాళ్లు లేవని గుర్తించారు. అయితే చెన్నై నివేదికలో మాత్రం అందుకు విరుద్ధంగా ఫలితాలు రావడంతో అక్కడి తాగు నీటి వల్లనే ఈ మరణాలు, తీవ్రమైన అనారోగ్యానికి కారణాలుగా వైద్యులు భావిస్తున్నారు. యురేనియం శరీరంలోకి వెళితే చాలా వెళితే చాలా ప్రమాదమని, దీనిద్వారా తొలుత కిడ్నీలకు, తర్వాత చర్మ సంబంధితమైన వ్యాధులు తలెత్తడమే కాకుండా మెదడు, కాలేయం, ఊపిరితిత్తులు, ఎముకలను దెబ్బతినడం ఖాయమని, అవే మరణాలకు కారణం కావచ్చని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. పరిశోధన కోసం గ్రామంలోని త్రాగు నీరు, మట్టి, స్థానికుల రక్త నమూనాలను సేకరించి చెన్నై, ఎయిమ్స్, గుంటూరు జీజీహెచ్ ల్యాబ్‌లకు పంపించారు. రెండు నెలల వ్యవధిలో 30 మందికి పైగా చనిపోవడంతో గ్రామంలో భయాందోళన నెలకొంది. జ్వరాలు వస్తున్నాయని ఆస్పత్రికి తీసుకెళ్తే మళ్లీ ఇంటికి తిరిగొచ్చే వారు తక్కువ అని గ్రామస్తులు చెబుతున్నారు. చిన్న జ్వరాలకే ప్రాణాలు పోతున్నాయని, దీని వెనుక ఏదో పెద్ద కారణం ఉందని తురకపాలెం వాసులు అధికారులకు తెలిపారు. గత కొన్ని నెలలుగా గ్రామంలో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, ప్రాణాలు పోవడం ఆందోళన కలిగిస్తుందని చెప్పారు.జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం ఆధ్వర్యంలోని వైద్య నిపుణులు గుంటూరు శివారులోని తురకపాలెంను మంగళవారం (సెప్టెంబర్ 9న) సందర్శించారు. అసాధారణ మరణాలకు కారణాలపై ఎన్‌సీడీసీ సంయుక్త సంచాలకురాలు డాక్టర్ హేమలత, నోడల్ అధికారి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలోని బృందం గ్రామంలో సమీక్షించింది. గ్రామస్తులను అడిగి పరిస్థితి తెలుసుకుని, కొన్ని వివరాలు సేకరించారు.

చెన్నైలో పరీక్షించిన నీటి నమూనాల ఫలితాలు శనివారం వెలుగులోకి వచ్చాయి. అందులో తురకపాలెం పరిసరాల నీటిలో యురేనియం అవశేషాలు ఉన్నట్టు తేలింది. ఈ ప్రాంతంలో రాళ్ల క్వారీలు విస్తారంగా ఉండటం, వాటిలోనే స్థానికులు పని చేయడం, అలాగే ఆ క్వారీ గుంతలలోని నీటిని వినియోగించడమే ఈ సమస్యకు కారణమయ్యుండవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

అలాగే, నీటిలో స్ట్రాన్షియం అనే హానికర మూలకం మరియు ఈకొలి బ్యాక్టీరియా కూడా ఉన్నట్లు చెన్నై నివేదికలో తేలింది. అయితే, మొదటిసారిగా నిర్వహించిన పరీక్షల్లో మాత్రం బ్యాక్టీరియా కేవలం ఒకేచోటే ఉన్నట్లు గుర్తించారు. ఈ విషయంపై చెన్నై నివేదిక ఫలితాలు కొంత భిన్నంగా వచ్చాయని అధికారులు తెలిపారు.యురేనియం మానవ శరీరానికి ఎంతో ప్రమాదకరం అని డాక్టర్లు చెబుతున్నారు. ఇది తాగునీరు లేదా ఆహార మార్గంలో శరీరంలోకి ప్రవేశిస్తే మొదటగా మూత్రపిండాలకు తీవ్ర నష్టం కలుగుతుంది. అనంతరం చర్మ సమస్యలు, కాలేయం, మెదడు, ఊపిరితిత్తులు, ఎముకలకు దెబ్బతీసి ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరించారు. పూర్తి సమాచారం మాత్రం ఇంకా అందాల్సి ఉండటంతో గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దీనిపైఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. అప్పటి వరకూ వారికి రోజూ భోజనం, మంచినీరు అందించాలని నిర్ణయించారు.

## మళ్లీ దగ్గరవుతున్నా జవహర్

విజయవాడ, సెప్టెంబర్ 15, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనూ, అందులో తెలుగుదేశం పార్టీలో మాజీ మంత్రి కేఎస్ జవహర్ మళ్లీ అధిష్టానానికి దగ్గరయ్యారు. ఆయన వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ కోసం ఇప్పటి నుంచే తన ప్రయత్నాలు మొదలు పెట్టినట్లుంది. కేఎస్ జవహర్ కు 2024 లో జరిగిన ఎన్నికల్లో టిక్కెట్ దక్కలేదు. ఆయన 2014లో కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఉపాధ్యాయ వృత్తి చేస్తూ రాజకీయాల్లోకి వచ్చిన జగన్ వచ్చిన వెంటనే ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడమే కాకుండా మంత్రి పదవి కూడా వరించింది. అయితే కొవ్వూరు నియోజకవర్గంలోని టీడీపీ నేతలతో పొసగక పోవడంతో ఆయన రాజకీయ జీవితంలో స్పీడ్ కు కొంత ఫుల్ స్టాప్ పడినట్లయిందన్నది వాస్తవం. కొవ్వూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కె. జవహర్ ను అక్కడి నేతలు వ్యతిరేకించడంతో 2019 ఎన్నికలలో ఆయనను తిరువూరుకు చంద్రబాబు పంపించారు. అయితే అక్కడ ఆయన వైసీపీ అభ్యర్థి రక్షణ నిధి చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే తిరువూరు మొన్నటి ఎన్నికల్లో కొలికపూడి శ్రీనివాసరావుకు కేటాయించారు. అమరావతి ఉద్యమంలో పాల్గొన్న కొలికపూడికి టిక్కెట్ ఇవ్వడంతో ఆయన అక్కడ ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే తిరువూరు లో కొలికపూడికి, అక్కడి పార్టీ నేతలకు, క్యాడర్ కు పడకపోవడం, అనేక వివాదాలు చోటు చేసుకుంటుండటంతో జవహర్ చూపు తిరిగి తిరువూరు పై పడిందని అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో జవహర్ తిరువూరు నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కొవ్వూరు కంటే ఆయనకు తిరువూరు పైనే ప్రస్తుతం దృష్టి ఉన్నట్లు కనపడుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత చంద్రబాబు భర్తీ చేసిన నామినేటెడ్ పోస్టుల్లో జవహర్ కు కీలకమైన పోస్టు లభించింది. ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమితులయ్యారు. కొవ్వూరు నియోజకవర్గంలో బలమైన కమ్మ సామాజికవర్గానికి చెందిన నేతలు తనను తిరిగి కొవ్వూరుకు రానివ్వరన్న నమ్మకంతో ఆయన తిరువూరునే ఎంచుకుంటున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఆయన సన్నిహితుల వద్ద కూడా తాను తిరువూరును ఎంచుకుంటానని చెబుతుననట్లు తెలిసింది. జవహర్ ను ఎన్నికల సమయంలో రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా నియమించారు. అయినా సరే కొవ్వూరు వద్దు.. తిరువూరు ముద్దు అంటున్నారట జవహర్. మరి చంద్రబాబు నాలుగేళ్ల తర్వాత ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది తెలియకపోయినా తన ప్రయత్నంలో లోపం లేకుండా చూసుకుంటున్నారట.

## పోరాటాలకు సిద్ధమౌతున్న వైసీపీ

విజయవాడ, సెప్టెంబర్ 15, ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొత్త పోరాటాలకు సిద్ధం అవుతోంది.ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడాన్ని తప్పుపడుతూ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టడానికి రెడీ అవుతోంది. ఈ విషయంలో ఇతర రాజకీయ పక్షాల సహకారం తీసుకోవాలని జగన్మోహన్ రెడ్డి నిర్ణయించారు. రాజకీయ పార్టీలతో పాటు ప్రజా సంఘాలు తమతో కలిసి రావాలని కోరారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటు జరిగిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. కానీ క్షేత్రస్థాయిలో ఎక్కడికక్కడే పునాదుల స్థాయిలో ఉన్న భవనాలను చూపించి.. ఇదేనా మెడికల్ కాలేజీలు అంటూ టిడిపి ప్రశ్నిస్తోంది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మాత్రం నేతలు పెద్దగా మాట్లాడడం లేదు. ఒకరిద్దరు తప్పిస్తే గట్టిగా రిప్లై ఇవ్వలేకపోతున్నారు. దీనిపై విమర్శలు రావడంతో అధినేత జగన్మోహన్ రెడ్డి సీరియస్ అయినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే మాజీ మంత్రి రోజా ఈ అంశంపై మాట్లాడడం విశేషం. కొద్దిరోజులుగా రోజా కనిపించడం లేదు. ఆమె అరెస్టు ఉంటుందని అంతటా ప్రచారం జరిగింది. వైసిపి హయాంలో ఆమె క్రీడల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఆడుదాం ఆంధ్రా పోటీలు నిర్వహించారు. ఆ సమయంలో భారీ అవినీతి జరిగిందన్నది కూటమి ప్రభుత్వ ఆరోపణ. దీనిపై విజిలెన్స్ విచారణ కూడా ప్రారంభం అయింది. పెద్ద ఎత్తున నిధులు పక్కదారి పట్టాయని విజిలెన్స్ విచారణలో తేలింది. ఈ క్రమంలో అప్పటి మంత్రిగా వ్యవహరించిన రోజాతో పాటు శాప్ చైర్మన్గా ఉన్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కి సైతం ఈ కుంభకోణంలో హస్తం ఉందని విజిలెన్స్ విచారణలో తేలినట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ లో ఖచ్చితంగా మాజీ మంత్రి రోజా అరెస్టు జరుగుతుందని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అప్పటినుంచి రోజా సైతం వ్యూహాత్మకంగా సైలెంట్ అయ్యారు. అయితే ఇప్పుడు మెడికల్ కాలేజీల విషయంలో ఏకంగా హోంమంత్రి వంగలపూడి అనిత పై విరుచుకుపడ్డారు రోజా. తద్వారా తన అరెస్టు విషయంలో భయపడడం లేదని తెలుస్తోంది. తనను అరెస్టు చేస్తే సానుభూతి వర్కౌట్ అవుతుందని ఆమె భావిస్తున్నట్లు సమాచారం. అందుకే గట్టి వాయిస్ తోనే రోజా ఇప్పుడు ముందుకు వచ్చారు.జగన్మోహన్ రెడ్డిక్యాబినెట్లో మంత్రిగా వ్యవహరించారు రోజా. ఆమె క్రీడల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో 2024 డిసెంబర్లో ఆడుదాం ఆంధ్రా పేరిట క్రీడా పోటీలు నిర్వహించారు. అయితే అప్పట్లో ఆ క్రీడా పోటీలపై అనేక రకాల విమర్శలు వచ్చాయి. వాలంటీర్లే ఎంపైర్లుగా మారగా.. వైసీపీ సానుభూతిపరులతో క్రీడా పోటీలు నిర్వహించి పెద్ద ఎత్తున నిధులను పక్కదారి పట్టించారన్న విమర్శ ఉంది. నాసిరకం క్రీడా పరికరాలను అందించి భారీగా నిధులు గోల్మాల్ చేశారన్నది ప్రధాన ఆరోపణ. అయితే దీనిపై అన్ని జిల్లాల నుంచి విజిలెన్స్ విచారణ జరిగింది. మాజీ మంత్రి రోజాతో పాటు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని అరెస్టు చేస్తారని టాక్ నడిచింది. అయితే కొన్ని రోజులపాటు రోజా సైలెంట్ గా ఉన్నారు. అయితే ఇప్పుడు ఉన్నఫలంగా మీడియా ముందుకు వచ్చి ఏకంగా వంగలపూడి అనితకు సవాల్ చేశారు. మెడికల్ కాలేజీలపై అనిత తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. తనతో వస్తే పాడేరు మెడికల్ కాలేజీని చూపిస్తానంటూ సవాల్ చేశారు. మొత్తానికి అయితే కూటమి కేసుల విషయంలో డోంట్ కేర్ అన్నట్టు రోజా వ్యవహార శైలి ఉంది. మరి కూటమి నుంచి ఎలాంటి రిప్లై ఉంటుందో చూడాలి.

# నవంబర్ తర్వాత మెట్రో నిర్మాణం పనులు

హైదరాబాద్, సెప్టెంబర్ 15, హైదరాబాద్ పాతబస్తీ మెట్రో ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అనుమతి రాగానే టెండర్లు పిలిచేందుకు ఊఓఖీ సిద్ధంగా ఉంది. నవంబర్ నాటికి అనుమతులు వస్తాయని అధికారులు ఆశిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే పాతబస్తీ ప్రజల ప్రయాణ కష్టాలు తీరుతాయి. అయితే నిర్మాణానికి కనీసం రెండున్నరేళ్లు పట్టే అవకాశం ఉంది.హైదరాబాద్ పాతబస్తీ మెట్రో ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ రాగానే టెండర్లను పిలిచేందుకు హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో రైలు మిలిటెడ్ (ఊఓఖీ) సిద్ధమవుతోంది. మెట్రో అధికారులు నవంబర్ నాటికి అనుమతులు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ కసరత్తును ఇప్పటికే పూర్తి చేశారు. పాతబస్తీ మెట్రో మార్గం హైదరాబాద్‌లో మెట్రో విస్తరణలో ఒక కీలక భాగంగా మారనుంది. కొత్తగా ప్రతిపాదించిన ఈ మెట్రో మార్గం ఇప్పటికే ఉన్న కారిడార్లకు పొడిగింపు కావడంతో కేంద్రం కొన్ని కీలక అంశాలపై వివరణ కోరిందిముఖ్యంగా తొలి దశ మెట్రోను నిర్వహిస్తున్న ఎల్అండ్‌టీ హైదరాబాద్ మెట్రోతో టికెటింగ్, ఆదాయం, నిర్వహణ ఎలా పంచుకుంటారనే అంశంపై కేంద్రం ప్రశ్నలు లేవనెత్తింది. నిర్మాణం పూర్తయిన తర్వాత నిర్వహణ సమస్య కాదని అధికారులు తెలిపారు.

# ఆదిమూలానికి ఏమైంది...

ఒంగోలు, సెప్టెంబర్ 15, వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ మంత్రిగా పనిచేసిన ఆదిమూలపు సురేష్ అధికారం కోల్పోయిన తర్వాత మాత్రం యాక్టివ్ గా ఉండటం లేదు. ఆదిమూలపు సురేష్ వైసీపీ హయాంలోని ఐదేళ్లలో కొన్నాళ్లు విద్యాశాఖ మంత్రిగానూ, మరికొన్నాళ్ల పాటు మున్సిపల్ శాఖ మంత్రిగానూ ఉన్నారు. అయితే ఆయన ప్రభుత్వం మారిన తర్వాత తాను ప్రాతినిధ్యం వహించిన శాఖలకు సంబంధించిన విమర్శలు అధికార పార్టీ నుంచి వచ్చినప్పటికీ ఆయన స్పందిచడం లేదు. పైగా ప్రస్తుతం యర్రగొండపాలెంలో ఉన్న వైసీపీ ఎమ్మెల్యేకు ఇబ్బందికరంగా మారారంటున్నారు. అక్కడ వైసీపీ ఎమ్మెల్యేపై తన అనుచరులతో సోషల్ మీడియాలో నెగిటివ్ ప్రచారం చేయిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఆదిమూలపు సురేష్ 2009, 2014, 2019, 2024 లలో జరిగిన ఎన్నికల్లో మూడు నియోజకవర్గాల్లో పోటీ చేశారు. నాలుగు సార్లు పోటీ చేసి మూడు సార్లు విజయం సాధించారు.ఆదిమూలపు సురేష్ దక్షిణ మధ్య రైల్వేలో ఐఆర్ఎస్ అధికారిగా పనిచేశారు. తర్వాత వీఆర్ఎస్ తీసుకుని రాజకీయాల్లోకి వచ్చారు. 2009 లో కాంగ్రెస్ తరుపున యర్రగొండపాలెం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. అయితే ఆయనకు యర్రగొండపాలెం అంటేనే ఎక్కువ మక్కువ. అక్కడే తన రాజకీయాలను కొనసాగించాలని గట్టిగా అనుకుంటున్నారు. అయితే 2024 ఎన్నికల్లో ఆయనను యర్రగొండపాలెం నుంచి తప్పించి కొండపి నియోజకవర్గం నుంచి పోటీ చేయించారు. అక్కడ ఓటమితో ఇక కొండపి నియోజకర్గం నుంచి క్యాడర్ కు కూడా దూరంగా ఉన్నారు. 2009లో యర్రగొండపాలెం నుంచి పోటీచేసిన ఆదిమూలపు సురేష్ తొలిసారి గెలిచారు. అయితే వైఎస్ మరణం తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన జగన్ తో కలసి ప్రయాణం చేయాలని నిర్ణయించారు. జగన్ 2014 ఎన్నికల్లో ఆదిమూలపు సురేష్ ను సంతనూతలపాడు నియోజకవర్గం నుంచి పోటీ చేయించారు. అప్పుడు అధికారంలోకి రాలేదు. 2019 ఎన్నికలకు వచ్చేసరికి సంతనూతలపాడు నుంచి ఆదిమూలపు సురేష్ ను మళ్లీ యర్రగొండపాలెంకు జగన్ పంపించి అక్కడి నుంచి పోటీ చేయించారు. అక్కడి నుంచి విజయం సాధించారు. జగన్ తొలి కేబినెట్ లో విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. రెండున్నరేళ్ల తర్వాత జరిగిన మంత్రివర్గ విస్తరణలో ఆదిమూలపు సురేష్ ను జగన్ కేబినెట్ లో కొనసాగించారు. అయితే ఈసారి విద్యాశాఖ కాకుండా మున్సిపల్ శాఖకు మార్చారు. ఆదిమూలపు సురేష్ కారణంగానే తన సొంత బంధువును బాలినేనిని కూడా జగన్ పక్కన పెట్టారు.జగన్ సొంత జిల్లా అయిన కడపకు ఆయనను ఇన్‌ఛార్జి మంత్రిగానూ నియమించారు. అంత నమ్మకాన్ని జగన్ సురేష్ పై ఉంచారు. కానీ అధికారం కోల్పోయిన తర్వాత మాత్రం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. తనను యర్రగొండపాలెం నుంచి కొండపి పంపించడంపై ఆయన కొంత ఇబ్బంది ఫీలవుతున్నారు. 2024 ఎన్నికల్లో యర్రగొండపాలెం నుంచి తాటిపర్తి చంద్రశేఖర్ వైసీపీ నుంచి గెలవడంతో అక్కడకు కూడా వెళ్లలేక హైదరాబాద్ కే ఆదిమూలపు సురేష్ పరిమితమయ్యారంటున్నారు. అయితే తనకు బలమైన అనుచరులు, క్యాడర్ ఉన్న యర్రగొండ పాలెంలో ఆదిమూలపు సురేష్ వేలు పెడుతుండటం, స్థానిక ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా వర్గాన్ని తయారు చేయడంతో పార్టీ నాయకత్వం కూడా సీరియస్ కావడంతో ఇక ఏపీ రాజకీయాలకు ఆదిమూలపు సురేష్ దూరంగా ఉన్నారని తెలిసింది. ఐదేళ్లు మంత్రి పదవి ఇచ్చినా జగన్ కు కష్టకాలంలో మాత్రం దూరంగా ఉండిపోయిన ఆదిమూలపు సురేష్ పై వైసీపీ సోషల్ మీడియాలో ట్రోల్ అవుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల సందడి షురూ

విజయవాడ, సెప్టెంబర్ 15, ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ప్రారంభం అయింది. పాలకవర్గాల పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందే ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ సంసిద్ధత వ్యక్తం చేసింది. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. మొత్తం నాలుగు విడతల్లో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని వచ్చే ఏడాది మార్చిలో పదవీ విరమణ చేయనున్నారు. ఈ లోపే స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేసి పదవీ విరమణ చేయాలన్న ఆలోచనతో ఉన్నారు. అయితే అధికార పార్టీలో సన్నాహాలు ప్రారంభం అయ్యాయి కానీ.. ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి కదలిక లేదు. కేంద్ర బలగాల సాయంతోనే ఎన్నికలు నిర్వహిస్తేనే అన్నమాట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వినిపిస్తోంది. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలను ఎలా తీసుకుంటుందో అర్థమవుతోంది. గత అనుభవాల దృష్ట్యా స్థానిక సంస్థల విషయంలో జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ఎన్నో రకాల ట్విస్టులు కొనసాగాయి. చంద్రబాబు హయాంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గా నియమితులయ్యారు నిమ్మగడ్డ రమేష్ కుమార్. అదే సమయంలో కరోనా వచ్చింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో తన ఆదేశాలు పాటించలేదని.. నిమ్మగడ్డ రమేష్ కుమార్ చంద్రబాబు మనిషి అంటూ తప్పించే ప్రయత్నం చేశారు జగన్మోహన్ రెడ్డి. కానీ చివరకు కోర్టు ఆదేశాలతో నియమితులయ్యారు నిమ్మగడ్డ. ఆయన కమిషనర్ గా ఉండగానే స్థానిక సంస్థలు ఎన్నికలు జరిగాయి. అయితే ఇప్పుడు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గా నీలం సాహ్ని ఉన్నారు. ఆమె జగన్ హయాంలో నియమితులయ్యారు. కానీ ఇప్పుడు ఆమె ఎన్నికల నిర్వహణకు ప్రతిపాదనలు పెడితే ప్రభుత్వం నుంచి ఆమోదముద్ర వచ్చింది. ఇప్పటికే ఆమె నేతృత్వంలో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నికలు జరిగాయి. ఆమెపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి రకరకాల ఒత్తిడిలు వెళ్లాయి. కానీ ఆమె పెద్దగా చలించలేదు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు ఏ స్థాయిలో? ఎలా జరుగుతాయో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అర్థమయింది. అందుకే ఎన్నికలను బహిష్కరించేందుకు ఆ పార్టీ ఇప్పటినుంచే కారణాలను వెతుక్కుంటుందివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ఇప్పుడే ఆ పార్టీలో ఆశావహులు ముందుకు వచ్చే అవకాశం లేదు. కనీసం పార్టీ పిలుపు ఇస్తున్న కార్యక్రమాలకు సైతం పార్టీ శ్రేణులు హాజరవుతున్న దాఖలాలు లేవు.

పులివెందులతో పాటు ఒంటిమిట్టలో వచ్చిన ఫలితం పార్టీ శ్రేణులకు తీవ్ర కలవరపాటుకు గురిచేసింది. గతంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంతో పాటు జాతీయస్థాయిలో అధికారంలో ఉన్నప్పుడే.. ఉప ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. అటువంటిది ఇప్పుడు ఈ రెండు జెడ్పిటిసి ఎన్నికల్లో ఓడిపోవడం అనేది ఆ పార్టీకి చాలా నష్టమే. పార్టీలో ఒక అపనమ్మకాన్ని, నైరశ్యాన్ని అలుముకునేలా చేసింది ఈ ఫలితం. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలను బాయ్ కట్ చేసేందుకు నిర్ణయించుకున్నట్లు సమాచారం. దానికి కారణాలు చెప్పుకునేందుకే.. కేంద్ర బలగాలతో ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్. అయితే స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారిక నోటిఫికేషన్ వచ్చిన తర్వాత.. ఒక పద్ధతి ప్రకారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన నిర్ణయాన్ని వెల్లడించే అవకాశాలు కనిపిస్తున్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# జగన్ తో కలిసేది ఎవరు

నెల్లూరు, సెప్టెంబర్ 15, రాజకీయం రాజకీయంగానే చేయాలి. రాజకీయ కోణంలోనే చూడాలి. ఎవరి అవసరం.. ఏ పార్టీ అవసరం ఎప్పుడొస్తుందో తెలియదు. అందుకే మిగతా రాజకీయ పార్టీలతో సఖ్యత గానే ఉండాలి. ఈ విషయంలో ఏపీ సీఎం చంద్రబాబును మెచ్చుకోవాల్సిందే. ఎందుకంటే ఆయన ప్రతి పార్టీతోను మంచి సంబంధాలే నడుపుతారు. ఏ పార్టీతో వైరం పెట్టుకోరు. ఆయన చరిత్ర తీసుకుంటే ఇట్టే అర్థం అవుతుంది. వైసిపి హయాంలో రాజకీయ సంక్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు కూడా ఆయనకు వామపక్ష నేతల మద్దతు లభించింది. విధానపరమైన అంశాల్లో తప్పించి.. వామపక్ష నేతలతో ఎప్పుడూ సఖ్యత గానే మెలుగుతారు. ఈసారి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా వామపక్ష నేతల అభిప్రాయాలను గౌరవిస్తున్నారు. వారి వినతులను పరిగణలోకి తీసుకుంటున్నారు. అయితే ఆ విషయంలో జగన్మోహన్ రెడ్డి మాత్రం కాస్త భిన్నం. తనకు ఎవరి అవసరం లేదని.. ప్రజా మద్దతు ఉందని ఇతర రాజకీయ పార్టీలను నిర్లక్ష్యం చేశారు. ఇప్పుడు అది ఆయనకే శాపంగా మారింది.జాతీయస్థాయిలో ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా ఇండియా కూటమి అవతరించింది. జాతీయ పార్టీగా కాంగ్రెస్ సారధ్య బాధ్యతలు చూస్తోంది. కానీ అది అధికారికంగా కాదు. అయితే ఇండియా కూటమిలో వామపక్షాలు కూడా కీలక భాగస్వాములు. అయితే ఏ రాష్ట్రంలోనైనా ప్రతిపక్షానికి వామపక్షాల బలం అవసరం. ప్రజా పోరాటాలు రాజకీయ పార్టీలు చేస్తే ప్రజలు ఒకలా కనెక్ట్ అవుతారు. అదే వామపక్షాలు, ప్రజా సంఘాలు చేస్తే ప్రజల్లోకి ఆ ఉద్యమ ఫలాలు బాగా వెళ్తాయి. అందుకే వైసిపి అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు వామపక్షాలతో కలిసి పోరాటాలు చేశారు. ప్రజా పోరాటాల విషయంలో అందర్నీ కలుపుకొని వెళ్లేవారు. అయితే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రజా పోరాటాలకు ఇతర రాజకీయ పార్టీలకు పిలుపునివ్వడం మాత్రం విశేషం.అయితే జగన్మోహన్ రెడ్డి పిలుపునకు వామపక్షాలతో పాటు కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్దగా రెస్పాన్స్ రావడం లేదు. ఇటీవల ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ విషయంలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసింది. ప్రభుత్వ, ప్రైవేట్, పబ్లిక్ భాగస్వామ్యంతో నిర్మిస్తామని సీఎం చంద్రబాబు క్యాబినెట్ భేటీలో వెల్లడించారు. అయితే అది పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే కుట్రగా అభివర్ణించారు జగన్మోహన్ రెడ్డి. దీనిపై రాష్ట్రస్థాయిలో ఉద్యమించేందుకు సిద్ధపడుతున్నారు. అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరుతున్నారు. కానీ సహకరించేందుకు కాంగ్రెస్ పార్టీ కానీ.. వామపక్షాలు కానీ ముందుకు వచ్చే అవకాశం లేదు. గతంలో జగన్మోహన్ రెడ్డి అనుసరించిన వైఖరి ఒక కారణం కాగా.. ఇటీవల రాష్ట్రపతి ఎన్నికల్లో వ్యవహరించిన తీరు మరో కారణంకూటమి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో జగన్మోహన్ రెడ్డి ఢిల్లీలో పోరాటం చేశారు. ఆ సమయంలో కొన్ని జాతీయ పార్టీల నేతలు వెళ్లి సంఘీభావం తెలిపారు. ప్రధానంగా ఇండియా కూటమిలోని ఉన్న కీలక పార్టీల నేతలు వెళ్లి మద్దతు ప్రకటించారు. అయితే ఆ సమయంలో వామపక్ష నేతలు కానీ.. కాంగ్రెస్ పార్టీకి కానీ కనీస సమాచారం లేదు. నాడు జాతీయస్థాయిలో జగన్మోహన్ రెడ్డికి మద్దతు తెలిపిన పార్టీలు ఇప్పుడు ఏపీలో లేవు. ఉన్న పార్టీల విషయంలో జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్యం చేశారు. అందుకే ఇప్పుడు ప్రజా పోరాటాల విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో అడుగులు వేసేందుకు కాంగ్రెస్, వామపక్షాలు ముందుకు రావడం లేదు. ఒక విధంగా చెప్పాలంటే ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంక్లిష్ట సమయం. నాడు జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యవహారాలే ఇప్పుడు ఆయనకు శాపంగా మారాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం..
### 24 గంటలు అందుబాటులో ఉంటాం ...
### తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు

తిరుపతి శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల ధ్యేయమని తిరుపతి జిల్లా ఎస్పీగా ఎల్. సుబ్బారాయుడు తెలియజేశారు. ఆదివారం మొదట తిరుమల లో శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ పటిష్టంగా ఉంచడమే పోలీసుల ధ్యేయమని, 24 గంటల పాటు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లా ప్రజలు సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా ఉంటామన్నారు. విజిబుల్ పోలీసింగ్ ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల నుండే కాకుండా ప్రపంచంలోని అన్ని దేశాల నుండి శ్రీవారిని దర్శించుకునేందుకు ప్రతినిత్యం వేలాది సంఖ్యలో భక్తులు వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలీస్ శాఖ చర్యలు చేపడుతుందన్నారు.











**పీసీసీ చీఫ్ గా మహేష్ కుమార్ గౌడ్ పదవి బాధ్యతలు స్వీకరించి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారంనాడు వారి నివాసంలో మహేష్ కుమార్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్ ,**

**ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మహేష్ కుమార్ గౌడ్ కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ దంపతులు, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ,రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు**

# ప్రతికూల పరిస్థితులను తట్టుకొని.. లోకేష్ అడుగులు...

విజయవాడ, సెప్టెంబర్ 15, ప్రతికూల పరిస్థితులను అధిగమించి సమర్థ నాయకుడు అనిపించుకున్నారు చంద్రబాబు. 1995లో టిడిపి సంక్షోభంలో.. ఎన్టీఆర్ నుంచి పార్టీతో పాటు ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకున్న సమయంలో.. చంద్రబాబు వెన్నుపోటు దారుడు అని ముద్రపడింది. చాలా కాలం పాటు అపవాదు అలానే ఉండిపోయింది. కానీ తన పనితీరు, సమర్థతతో ఆ అపవాదును రూపుమాపుకున్నారు చంద్రబాబు. సమర్థతతో పాటు అభివృద్ధి అజెండా పుణ్యమా అని తనకంటూ ఇండియన్ పొలిటికల్ హిస్టరీలో స్థానం సంపాదించుకున్నారు. అయితే చంద్రబాబు మాదిరిగానే ఆయన కుమారుడు లోకేష్ సైతం రాజకీయాల్లో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్నారు. అయితే తండ్రి మాదిరిగానే సమర్థతతో వాటిని ఎదుర్కొనే తీరు మాత్రం అభినందనలు అందుకుంటోంది. ఆయన ఎదిగిన తీరు చాలా భిన్నంగా ఉంది. పొలిటికల్ గ్రాఫ్ కూడా చాలా వేగంగా విస్తరించింది. చంద్రబాబు తండ్రి గానే కాకుండా.. మార్గదర్శకుడుగా నిలిచారు. కుమారుడిని సమర్థవంతమైన నేతగా తీర్చిదిద్దారు. అదే సమయంలో లోకేష్ సైతం రాజకీయ పాఠాలను క్షుణ్ణంగానే నేర్చుకున్నారు.సంక్షోభాలను, సవాళ్లను ధీటుగా ఎదుర్కొన్నారు సీఎం చంద్రబాబు. ప్రతికూల పరిస్థితుల్లో ఈ రాష్ట్రానికి తొలిసారిగా ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు తన నాయకత్వ సమర్థత నిరూపించుకునేందుకు? చాలా రకాల అవకాశాలు వచ్చాయి. ముఖ్యంగా పెను విపత్తులు ఎదురైనప్పుడు.. ప్రజలను అలవోకగా కష్టాల నుంచి గట్టెక్కించగల నేర్పరి చంద్రబాబు. అందుకే ఒడిస్సా ప్రజలు సైతం చంద్రబాబు నాయకత్వాన్ని ఇష్టపడతారు. ప్రజలకు ఎన్నో రకాల ప్రకృతి వైపరీత్యాలనుంచి బయట పడేశారు చంద్రబాబు. అయితే ఇప్పుడు లోకేష్ సైతం చంద్రబాబు మాదిరిగానే ప్రజలకు అండగా ఉంటున్నారు. నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని ఏపీకి రప్పించడంలో లోకేష్ విజయవంతం అయ్యారు. సింగిల్ హ్యాండ్ లో ఈ పెద్ద టాస్క్ ని డీల్ చేసి అందరి చేత అభినందనలు అందుకున్నారు.లోకేష్ అంటే టిడిపి శ్రేణులకే నమ్మకం లేనంత పరిస్థితి ఉండేది. అటువంటి సమయంలో లోకేష్ కంటే జూనియర్ ఎన్టీఆర్ను తెచ్చుకుంటే మంచిది అని అభిప్రాయం వినిపించేది. కానీ లోకేష్ అలా ఉండిపోలేదు. తనపై ఉన్న అభిప్రాయాన్ని మారేలా చేసుకున్నారు. పార్టీ శ్రేణుల బాగోగులు చూసే నేతగా ఎదిగారు. వారికి బీమా సౌకర్యాన్ని కల్పించి ధీమా కల్పించారు. ఎప్పటికప్పుడు పార్టీ క్యాడర్ తోనే కాదు నాయకులతో సమావేశాలు పెడుతూ.. పార్టీలో తన స్థానం ఏమిటో సంకేతాలు పంపారు. మొన్నటి వరకు పార్టీ అంటే చంద్రబాబు మాత్రమే అనే అభిప్రాయం ఉండేది. ఇప్పుడు మాత్రం చంద్రబాబుతో పాటు లోకేష్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ముందు పార్టీ శ్రేణుల్లో పట్టు సాధించారు. సీనియర్లను సైతం ఆకట్టుకుంటున్నారు. పార్టీ మంత్రులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులతో సమన్వయం చేసుకుంటున్నారు. వారందరూ తమ ఫ్యూచర్ లీడర్ లోకేష్ అని భావించేలా యువనేత తనను తాను ఆవిష్కరించుకోవడం గొప్ప విషయంఒకప్పుడు లోకేష్ అంటే చంద్రబాబు తనయుడు. వారసత్వంగా వచ్చిన నేత. అన్నింటికీ మించి బలవంతంగా రుద్దపడిన నాయకుడు. ఇలా రకరకాల అభిప్రాయాలు ఆయనపై ఉండేవి. అందుకే కేంద్ర పెద్దలు సైతం లోకేష్ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్నారన్న ప్రచారం ఉండేది. కానీ ఇప్పుడు అదే లోకేష్ ను ఢిల్లీ పిలిపించుకుని మాట్లాడుతున్నారు కేంద్ర పెద్దలు. ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా ప్రత్యేకంగా సమయం ఇచ్చి లోకేష్ తో మాట్లాడుతున్నారు. కేంద్ర పెద్దలను, కేంద్ర మంత్రులను లోకేష్ అలవోకగా కలుస్తున్నారు. జాతీయస్థాయిలో సైతం తన పరపతిని పెంచుకుంటున్నారు. చంద్రబాబు సైతం ఒక వ్యూహం ప్రకారం లోకేష్ కు పనులు అప్పగిస్తున్నారు. వాటిని ఇట్టే పూర్తిచేసి ఆకట్టుకుంటున్నారు లోకేష్. కేవలం దర్శకత్వం మాత్రమే చేస్తున్నారు చంద్రబాబు. ఈ పరిస్థితి చూస్తుంటే భావి నాయకుడిగా తెలుగుదేశం పార్టీ గుర్తించింది. ఆపై కేంద్రం గుర్తించింది. జాతీయస్థాయిలో కూడా ఇప్పుడు బలమైన చర్చ సాగుతోంది. ఏదైనా లోకేష్ ను ప్రాజెక్ట్ చేస్తున్న తీరు అభినందనలు అందుకుంటోంది.

## వారసులకే కమలంలో అవకాశాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 15, అందరివి నలుపు మరకలే. ప్రతి ఒక్కడూ ఆ తానులో ముక్కలే" వెనకటికి ఓ సినిమాలో బహుళ ప్రాచుర్యం పొందిన డైలాగ్ అది. అది నేటి రాజకీయాలకు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కమలం పార్టీలో చోటు చేసుకున్న మార్పులకు అచ్చు గుద్దినట్టు సరిపోతుంది. ఉదయం లేస్తే కమలం పార్టీ నాయకులు ఇతర పార్టీ నాయకులను తిడుతుంటారు. వారసత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని.. కుటుంబ సభ్యులకే పదవులు ఇస్తున్నారని మండిపడుతుంటారు. ఇన్నాళ్ళ వరకు బిజెపి ని ఈ విషయంలో కార్నర్ చేసే అవకాశం మిగతా పార్టీలకు లభించలేదు. అయితే ఇప్పుడు బీజేపీ నే అవకాశాన్ని మిగతా పార్టీలకు దర్జాగా ఇచ్చేసింది.తెలంగాణలో అధికారంలోకి రావాలని.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని బలమైన నిర్ణయంతో ఉంది బిజెపి. ఇప్పటికే గులాబీ పార్టీని మట్టి కరిపించామని.. త్వరలో కాంగ్రెస్ పార్టీని కూడా గద్దె దింపుతామని బిజెపి నాయకులు బలమైన నమ్మకంతో ఉన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని బలంగా కోరుకుంటున్నారు. వారి కోరికలు నెరవేరుతాయా.. వారు ఇచ్చిన మాటలు నిలబెట్టుకుంటారా.. అనే విషయాలను పక్కన పెడితే తెలంగాణ బిజెపిలో ఇటీవల కొంతమందికి పదవులు ఇచ్చారు. అవి పార్టీకి సంబంధించిన పదవులు. అయితే ఆ పదవులు పొందిన వారిలో కొంతమంది పేర్లను పరిశీలిస్తే ఆశ్చర్యం అనిపించింది. అద్భుతం కూడా అనిపించింది. వారసత్వ రాజకీయాలకు బిజెపి దూరమని. బిజెపి అటువంటి వాటిని ప్రోత్సహించదని పదేపదే కమల నేతలు చెబుతుంటారు. కానీ వాస్తవానికి కమలం పార్టీ కూడా మిగతా వాటి మాదిరిగానేనని.. పైగా వారసత్వాన్ని పెంపొందించే విషయంలో బిజెపి పీహెచ్డీ చేసిందని తాజా పరిణామాలు రుజువు చేస్తున్నాయి.పార్టీకి సంబంధించిన పదవుల విషయంలో మీడియాకు ఓ జాబితా అందింది. అందులో మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ కొడుకు తుళ్ల వీరేంద్ర గౌడ్ కు పార్టీ స్టేట్ జనరల్ సెక్రెటరీ పదవి ఇచ్చారు. మాజీమంత్రి పోతుగంటి రాములు కొడుకు భరత్ ప్రసాద్ కు కూడా స్టేట్ సెక్రటరీ పదవి ఇచ్చారు. పోతుగంటి రాములు గతంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి పార్లమెంట్ సభ్యుడిగా పని చేశాడు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి కి సెక్రెటరీగా ప్రమోషన్ ఇచ్చారు.

# స్కూల్ పిల్లలకు గ్యాస్ స్టవ్ పై వంటలు సిద్ధం చేయాలి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.







**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గ్యాస్ స్టవ్ పైనే విద్యార్థులకు ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. వేములవాడ అర్బన్ మండలం చింతల్ఠానా ఆర్ అండ్ ఆర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పూర్తి చేసిన కిచెన్ షెడ్, విద్యాలయం ఆవరణను పరిశీలించారు. విద్యాలయం ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఏ డి ఏ లు, ఏవోలు, ఏ ఈ ఓ లు, ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పెంచాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ధర్నా



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 15:**రిటైర్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అల్ ఇండియా కోల్ పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటానికి మంచిర్యాల లో సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు సంఘీభావంగా ధర్నా నిర్వహించారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐ.బి అంబేద్కర్ చౌరస్తా ఆవరణలో కలకత్తా లోని కోల్ ఇండియా కార్యాలయం ముందు బొగ్గు పెన్షన్ దారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అల్ ఇండియా కోల్ పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న ధర్నా పోరాటానికి సంఘీభావంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా పలువురు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ గత 27 సంవత్సరాల నుండి పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ ను కరువు భత్యంతో కూడిన 50 శాతం పెన్షన్ వెంటనే పెంచాలని కోరారు. అధికారులకు మాదిరి గానే సి.పి.ఆర్.ఎం.ఎస్ వైద్య సౌకర్యాలకోసం విశ్రాంత ఉద్యోగులకు కూడా 25 లక్షల వరకు పెంచాలన్నారు. 2017 నుండే విశ్రాంత ఉద్యోగులకు కూడా 20 లక్షల గ్రాడ్యుటీ చెల్లించాలని , కనీస పెన్షన్ 15 వేలుగా నిర్ణయించాలన్నారు. సింగరేణి ల మారుపేర్లను సరి చేయాలని, సింగరేణి లో కొత్తగ అండర్ గ్రౌండ్ బొగ్గు బావులను ప్రారంభించాలన్నారు. అరుహ్హైన విశ్రాంత
ఉద్యోగులకు వైట్ రేషన్ కార్డు, ఆసరా పెన్షన్, 250 గజాల స్థలం ఇవ్వాలన్నారు. ఏరియా హాస్పిటల్ లల్లో ఉచితంగా వైద్యం అందించి బిపి, షుగర్ గోళీలు అందుబాటులో ఉంచాలని తదితర డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలని కోల్ ఇండియా, సింగరేణి , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రాలబండి రాజన్న , అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య , సలహాదారుడు పి పోచయ్య , కరీంనగర్ నుండి సింగరేణి రిటైర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీ సిక్కం శ్యాంసుందర్ నా యకులు ఎల్లబోని గంగయ్య , రమేష్ , రాజిరెడ్డి , గోపతి లక్ష్మణ్ , మేకల రామయ్య , పరిష శ్రీనివాస్ , ఎం సత్యనారాయణ రావు , గూడ శ్రీనన్న , దేవులపల్లి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మా భూములు కోల్పోకుండా... మా పక్షాన ప్రభుత్వాన్ని నిలదీయండి...

# మంత్రి హరీష్ రావుని కలిసిన కొండాపూర్ మండల గ్రామాల రైతులు...

## రాష్ట్ర ప్రభుత్వ సొంత దబ్బులతో ట్రిపుల్ ఆర్ చేపడితే అది ఖజానా కు పెను భారం కాదా ?

## ఒక ఊరికి ఊరే పూర్తిగా నీ ధన దాహానికి బలైతుంటే కనీసం నీకు దయలేదా..రేవంత్ రెడ్డీ ?

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ఇష్టారీతిన త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చి తమ కడుపు కొడుతున్నారని సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం గ్రామాల రైతులు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తో కలసి సోమవారం నాడు మాజీ మంత్రి హరీష్ రావుని కలిసి తమ ఆవేదనను చెప్పుకున్నారు,తమ భూములు కోల్పోకుండా, అలైన్మెంట్ లో మార్పులు చేసే విధంగా తమ పక్షాన ప్రభుత్వాన్ని నిలదీయాలని, పాత అలైన్మెంట్ ని కొనసాగించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని మాజీ మంత్రి హరీష్ రావు కి గోడువెల్లబోసుకున్న రైతులు,ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు వారికి భరోసా ఇచ్చారు,రైతులు భూములు కోల్పోకుండా ప్రభుత్వాన్ని నిలదీస్తామని హామీ ఇచ్చారు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ త్రిబుల్ ఆర్ రైతులకు అండగా నిలుస్తూ,అలైన్మెంట్ మార్చాలని రైతులకు అండగా నిలుస్తామన్నారు.

ఈ సందర్భంగా హరీష్ రావు కామెంట్స్ చేసారు రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్ )ప్రాజెక్టు అలైన్మెంట్ను కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారీతిగా మారుస్తూ పేద రైతుల పొట్ట కొదుతుండటం దుర్మార్గం కాంగ్రెస్ అనాలోచిత చర్యల వల్ల రైతులు పంట భూములను కోల్పోతున్న పరిస్థితి. పచ్చటి పొలాల గుండా అలైన్మెంట్ చేసి, రైతన్న నోట్లో మట్టి కొడుతున్నారు,రీజనల్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ తో రేవంత్ రెడ్డి ఆడుతున్న ఆటలు పేద రైతులకు శాపం లా మారాయి ఉత్తర భాగాన అలైన్మెంట్ మార్పు వల్ల సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలంలోని గిరిమాపూర్, తుమ్మరపల్లి, అలియాబాద్, మారేపల్లి, రాంపూర్ తాండ, గోటిలగుట్ట తండా, మాచేపల్లి తండా, శివన్న గూడెం, గంగారం గ్రామాలు తీవ్రంగా నష్టపోతున్నాయి,ముఖ్యంగా ఈ గ్రామాల్లో ఎక్కువగా ఉన్న ఎస్టీ, ఎస్సీ బీసీ రైతులే .అలైన్ మెంటు మార్పు తో పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన రైతులే తీవ్రంగా నష్టపోతున్నారు రైతులు భూములు కోల్పోకుండా మొదటగా త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను బిఆర్ఎస్ ప్రభుత్వం గిర్మాపూర్ చేవెళ్ల మీదుగా ప్రతిపాదించింది కాని రేవంత్ రెడ్డి మాత్రం తన స్వలాభం కోసం వికారాబాద్, పరిగి, కొడంగల్ మీదుగా ట్రిపుల్ ఆర్ మార్గాన్ని అష్టవంకరలుగా తిప్పుతూ పచ్చటి పొలాలను మాయం చేసే కుట్రకు తెరలేపారు ఓఆర్ఆర్ నుండి త్రిబుల్ ఆర్ వరకు 40 కిలోమీటర్లు దూరం ఉండవలసి ఉండగా 23 కిలోమీటర్ల దూరంలో త్రిబుల్ ఆర్ ను ప్రభుత్వం చేపట్టింది. సొంత భూములకు మేలు కలిగేలా ముఖ్యమంత్రి అలైన్మెంట్ ను అడ్డగోలుగా మార్చడం దుర్మార్గం గంగారం శివన్న గూడెం గ్రామంలోని పూర్తి భూమి కోల్పోయి గ్రామం మొత్తం నిర్వాసితులు అవుతున్నారు. ఇంతమంది రైతుల ఆవేదన రేవంత్ రెడ్డికి అర్థం అవడం లేదా.

ఒక ఊరికి ఊరే పూర్తిగా నీ ధన దాహానికి బలైతుంటే కనీసం నీకు దయలేదా..రేవంత్ రెడ్డీ ?

ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ వెంచర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకుల భూములు ఎక్కడ కూడా నష్టపోకుండా రైతుల పొలాలు మాత్రమే నష్టపోయేలా ప్రతిపాదించడం సిగ్గుచేటు త్రిబుల్ ఆర్ ప్రాజెక్టును భవిష్యత్ అవసరాలకు అనుకూలంగా బి ఆర్ ఎస్ పార్టీ ప్రతిపాదించి రైతుల భూములు ఎక్కువగా నష్టపోకుండా అలైన్మెంట్ను చేస్తే, రేవంత్ రెడ్డి మాత్రం అందుకు భిన్నంగా ప్రవర్తిస్తున్నారు,ఎన్నికల ముందు ట్రిపుల్ ఆర్ ను తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత పేద రైతులను బలి చేస్తూ కాంగ్రెస్ నాయకుల భూములను కాపాడుతున్నది ఇది కేవలం సంగారెడ్డి నియోజకవర్గ సమస్య కాదు. ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ విషయంలో ప్రభుత్వం నిస్సిగ్గుగా వ్యవహరిస్తూ ఇష్టారీతిగా అలైన్మెంట్ ని మారుస్తూ రైతుల జీవితాలతో ఆడుకుంటున్నది,యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ డివిజన్ పరిధిలో త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను ఓఆర్ఆర్ నుంచి 40 కిలోమీటర్లు బదులుగా 28 కిలోమీటర్లకు కుదించడానికి నిరసిస్తూ భూ నిర్వాసితులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదు మధ్య నుండి రోడ్డు వెళ్లడం వలన మున్సిపాలిటీ రెండు భాగాలుగా విడిపోతున్నది. బాధితులు రెండు పంటలు పండించే పచ్చని పొలాలను, ఇండ్లు, ప్లాట్లను కోల్పోతున్నా ప్రభుత్వం కనికరించడం లేదు

ట్రిపుల్ ఆర్ పేరిట వేలాది ఎకరాలు సేకరించే క్రమంలో పెద్దల కోసం ఆలైన్‌మెంట్ మార్చి పేద, మధ్యతరగతి కుటుంబాల పొట్టలుగొట్టే ప్రణాళికలకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది,హెచ్ఎండీఏ అధికారిక వెబ్‌సైట్‌లో ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ వివరాలను యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, నల్లగొండ, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలోని వివిధ మండలాల్లోని గ్రామాల్లో ఉన్న భూముల సర్వే నంబర్ల వివరాలతో ప్రభుత్వం ప్రచురించింది. ఇందులో ఎక్కువగా రైతుల భూములే కోల్పోతున్నారు,కాంగ్రెస్ ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయం వల్ల భూములు కోల్పోతున్న రైతులు అన్ని జిల్లాల్లో ఆందోళనకు దిగుతున్నారు,జీవనాధారమే లేకుండా పోతుందని కడుపుమండిన వేలాది మంది రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రోడ్లపై కొచ్చి నిరసనలు తెలుపుతున్నారు,పాత ఆలైన్‌మెంట్ మార్పును నిరసిస్తూ హైదరాబాద్-శ్రీశైలం హైవేపై మాలేపల్లి, పోలేపల్లి, సింగంపల్లి, సంకటోనిపల్లి రైతులు సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా ఆందోళనలకు దిగినా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదు నాడు ఫార్మా సిటీ వద్దు అన్నారు, నేడు మాట మార్చి పచ్చటి పొలాల్లో చిచ్చు బెడుతున్నారు. గిరిజనుల బిడ్డలను జైళ్ల పాలు చేశారు,నాడు రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ మార్పు అన్నారు నేడు మాట మార్చి, నిర్బంధాల మధ్య భూసేకరణ కొనసాగిస్తున్నారు రేవంత్ రెడ్డి మాట మార్చడమే మీ విధానమా...ప్రజలను మభ్య పెట్టడమే కాంగ్రెస్ పద్ధతా భువనగిరి లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రియాంక గాంధీతో.. ట్రిపుల్ ఆర్ లో భూములు కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పించారు కానీ అధికారంలోకి రాగానే బాధితుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తూ తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తున్నారు. వేధిస్తూ దాడులకు దిగుతున్నారు,ఇప్పటికైనా కళ్లు తెరిచి ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టుపై రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయండి. లేదంటే బాధితుల ఆగ్రహానికి గురికాక తప్పదు తన స్వ లాభం కోసం అలైన్ మెంటు మారుస్తున్న రేవంత్ కు రాష్ట్రం తో పాటు రైతుల ప్రయోజనాలు పట్టడం లేదు

పదే పదే అలైన్ మెంట్ మారుస్తుండటం తో కేంద్ర ప్రభుత్వం ట్రిపుల్ ఆర్ ను తిరస్కరించే పరిస్థితి వచ్చింది.

రాష్ట్ర ప్రభుత్వ సొంత డబ్బులతో ట్రిపుల్ ఆర్ చేపడితే అది ఖజానా కు పెను భారం కాదా ? సొంత భూముల కోసం అలైన్మెంట్లు మార్చడం వల్ల వేలకోట్ల భారం రాష్ట్ర ప్రజలపై పడుతున్నది అందిన కాడికి దోచుకోవడం కోసం ట్రిపుల్ ఆర్ అలైన్ మెంట్ మారుస్తున్న తతంగం పై వెంటనే విచారణ జరగాలి ట్రిపుల్ ఆర్ నిర్మాణం తన ఇంటి వ్యవహారం కాదని రాష్ట్రం ,రైతుల ప్రయోజనాలు ఫణంగా పెట్టే చర్యలు ఆపక పోతే బీ ఆర్ ఎస్ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని హెచ్చరిస్తున్నాం దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా, దక్షిణ దిక్కున 40 కిలోమీటర్లు పరిగణలోకి తీసుకున్నట్లుగానే, ఉత్తర భాగాన పరిగణలోకి తీసుకోవాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేదంటే ప్రభుత్వాన్ని నిలదీస్తాం.సమస్య పరిష్కరించే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది





**హాఫిజ్ పేట ( ప్రజాబలం ప్రతినిధి) సెప్టెంబర్ 15** హాఫిజ్ పేట గ్రామస్తులు, హనుమాన్ యూత్ సభ్యులు, ముదిరాజ్ సంఘ సభ్యులు, ప్రకాష్ నగర్ వినాయక్ నగర్ అసోసియేషన్ సభ్యుల యొక్క అభ్యర్థన మేరకు వాసవి లేక్ సిటీ యాజమాన్యం వెంటనే స్పందించి కొత్తకుంట చెరువు కట్టపైన సుందరమైన గార్డెన్ ను వివిధ రకాల పూలు,పండ్ల మొక్కలను కూడా నాటిస్తామని తెలియజేసారు. అలాగే ముందుగా ఇచ్చిన మాట ప్రకారం కట్టమైసమ్మ మందిరం పునర్నిర్మాణానికి చేయూతనిస్తామని తెలిపారు. బతుకమ్మలు వేయడానికి బతుకమ్మ పాండ్ కూడా నిర్మించి ఇస్తామని తెలిపారు. కొత్తకుంట వాకర్స్ క్లబ్ మెంబెర్స్ యొక్క అభ్యర్థన మేరకు ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్స్ అలాగే వాకర్స్ కోసం వాష్ రూమ్స్ నిర్మించి ఇచ్చే విషయంలో యాజమాన్యం సానుకూలంగా స్పందించారు అని స్థానిక దాత్రీనాథ్ గౌడ్ తెలిపారు.

## అందుబాటులోకి నానో యూరియా

ఏలూరు, సెప్టెంబర్ 15, ఏపీలో యూరియా కొరత పొలిటికల్ హీట్ ఎక్కించింది. ప్రభుత్వం యూరియా కొరత లేకుండా చేసాం అంటూ ప్రకటన చేసింది. కానీ ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో యూరియాను పెద్ద ఎత్తున అందుబాటులోకి తెస్తోంది ఏపీ ప్రభుత్వం. మరోవైపు నానో యూరియా సైతం అందుబాటులోకి వచ్చింది.

బస్తాలను మోసుకెళ్లే పని లేకుండా అర లీటర్ నానో యూరియా వాడితే సరిపోతుంది. అంటే ద్రవ రూపంలో ఈ నానో యూరియా అందుబాటులోకి వచ్చింది. దీని వినియోగం కూడా చాలా సులువు అని చెబుతున్నారు అధికారులు. యూరియా కొరత ఉన్న నేపథ్యంలో ఈ నానో యూరియా వాడాలని అధికారులు సూచిస్తున్నారు. వరి, పత్తి వంటి పంటలపై ఈ నానో యూరియా పిచ్చికారి చేయవచ్చు. గత కొద్దిరోజులుగా అధికారులు అవగాహన పెంచడంతో ఈ నానో యూరియా వాడకం పెరిగిందిఅయితే ఇప్పటివరకు ఏపీలో పాత పద్ధతిలోనే ఎరువులను వాడుతున్నారు. నానో యూరియాత అధిక ప్రయోజనాలు ఉన్న దాని జోలికి పోవడం లేదు. వ్యవసాయ శాఖ నిపుణులు, శాస్త్రవేత్తలు యూరియాకు బదులుగా నానో యూరియా వాడాలని సూచిస్తున్నారు. సాధారణ యూరియా బస్తాలో ఉండే పోషకాలు.. అర లీటరు నానో యూరియాలో ఉంటాయని చెబుతున్నారు. సాధారణ యూరియా గుళికల రూపంలో ఉంటే.. నానో యూరియా ద్రవ రూపంలో ఉంటుంది. సాధారణంగా రైతులు ఉపయోగించే యూరియాలో కణాల పరిణామం 2.8-4 మిల్లీ మైక్రాన్లు ఉంటే.. అందులో మొక్కకు 30% వరకు మాత్రమే చేరుతుంది. మిగిలిన యూరియా నీటిలోనూ, భూమిలోను కలిసిపోతుందని నిపుణులు చెబుతున్నారు.శత శాతం పంటలకు ఉపయోగపడుతుంది. ఈ నానో యూరియా కణాల పరిణామం 32 నానో మైక్రాన్లు ఉంటుంది. ఏకంగా 80% పైగా మొక్కకు చేరుతుంది.

అస్సలు వృధా ఉండదు. కాలుష్యం కూడా తగ్గే అవకాశం ఉంది. రైతులు ఉపయోగిస్తున్న సాధారణ యూరియా వేర్ల ద్వారా మొక్కకు అందెందుకు ఆలస్యం అవుతుంది. నానో యూరియా అలా మొక్కల ఆకులపై పిచికారి చేయగానే నేరుగా పత్ర హరితానికి చేరి వెంటనే ప్రభావం చూపుతుంది. ఎకరాకు అర లీటరు నానో యూరియా సరిపోతుంది. సాధారణ యూరియాతో పోల్చుకుంటే ధర కూడా తక్కువ. రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

## హాఫీజ్ పేట్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి



**హాఫీజ్ పేట్(ప్రజా బలం ప్రతినిధి) సెప్టెంబర్ 15** హాఫీజ్ పేట్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం సీ.ఎస్.ఆర్ నిధుల క్రింద కనీసం 3 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని సీ.ఎస్.ఆర్ సంస్థ ప్రతినిధులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ధాత్రీ గౌడ్ మాట్లాడుతూ చాలా సంవత్సరాలనుండి వివాదాస్పదంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల స్థలం యొక్క సమస్య పరిష్కారం అయ్యిందని, త్వరలోనే పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడంతోపాటు, విద్యార్థుల అవసరాల కోసం మూడంతస్థుల భవనాన్ని నిర్మించాలని కోరానని చెప్పారు. అంతేకాకుండా ప్రభుత్వ సహకారంతో ప్రాథమిక పాఠశాల ను హైస్కూల్ గా పదోన్నతి కల్పిస్తే మరికొంత మంది పేద విద్యార్థుల కు విద్యన%శీ%దించే దిశగా అవకాశం లభిస్తుందని దాత్రీ గౌడ్ అన్నారు.పాఠశాల ప్రారంభించినప్పటినుండి విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురయ్యారని, వాహనాల రాకపోకల కారణంగా గతంలో చాలా ప్రమాదాలు సంభావించయని, ఇకనుంచి అలాంటి సమస్యలు ఉత్పన్నం కావని తెలిపారు. అదేవిధంగా ఈ పాఠశాల అభివృద్ధి విషయంలో స్థానిక ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ స్థానిక కార్పొరేటర్ మతి పూజిత జగదీశ్వర్ గౌడ్ తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాత్రీనాథ్ గౌడ్ తో పాటు స్థానిక నాయకులు బోయిని మహేష్ యాదవ్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంటల సాగుకు సరిపడా యూరియా నిలువలు.

## రైతులు ఆందోళన చెందవద్దు.

## ఇంకా యూరియా సరఫరా అవుతుంది.

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.





**బోయినపల్లి, ( ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆయా పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ వెల్లడించారు. సోమవారం రోజున బోయినపల్లి మండలం కొదురుపాక లోని రైతు వేదికలో రైతులకు యూరియా పంపిణీ చేస్తుండగా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టోకెన్ పద్ధతి, ఎరువుల పంపిణీ ఆయన పరిశీలించారు.

అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో ఆయా పంటల సాగుకు అనుగుణంగా ఎప్పటికప్పుడు యూరియా స్టాక్ తెప్పిస్తున్నామని స్పష్టం చేశారు. యూరియా విషయమై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు.

వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తమ మండలాలకు వచ్చే ఎరువులను రైతుల పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు సరఫరా చేయాలని ఆయన ఆదేశించారు. రైతులు తమకు అవసరమైన ఎరువులు మాత్రమే తీసుకెళ్లాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల ప్రమాదంగా ఉండాలని ఎరువులు పక్కదారి పట్టకుండా, ఇతర అవసరాలకు వాడకుండా చూడాలని ఆదేశించారు.

# ప్రజావాణికి 27 ఫిర్యాదులు...

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ, అందిన ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా మొత్తం 27 ఫిర్యాదులు అందాయి,ఫిర్యాదుదారులు తమ అర్జీలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, డి.ఆర్.ఓ పద్మజ రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సమర్పించారు,ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి,నిర్దిష్ట కాలపరిమితి లోపల పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించడం ద్వారా ప్రజావాణి కార్యక్రమానికి ఉన్న ప్రాముఖ్యతను నిలబెట్టాలని సూచించారు. అలాగే, జిల్లా సంబంధిత సిఎం ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోపల తక్షణమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియకు సిద్ధంగా ఉండాలి...

## రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) - 2026 ప్రక్రియను పకడ్బందీగా చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి సూచించారు,సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్ఓలతో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై సన్నాహక సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) నుండి ఆదేశాలు అందిన వెంటనే ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అన్ని జిల్లాలు తగిన ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు,రాష్ట్రంలో ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు తావులేకుండా ఈ ప్రక్రియ జరగాలన్నారు. 2002 ఓటరు జాబితాను 2025 జాబితాతో సరిపోల్చుకోవాలని, ఎస్.ఐ.ఆర్ నిర్వహణలో భాగంగా సూపర్వైజర్లు, బి.ఎల్.ఓలకు ప్రత్యేక శిక్షణలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు,వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు . 2002లో ఉన్న నియోజకవర్గాల గ్రామాల వివరాలను, ప్రస్తుతం (2025) నియోజకవర్గాల వారీగా ఉన్న రెవెన్యూ గ్రామాల వివరాలతో సమన్వయం చేయాలని సూచించారు.



మ్యాపింగ్‌ను పకడ్బందీగా పూర్తి చేయాలని, రెవెన్యూ మ్యాప్‌ను శుక్రవారం లోపు సమర్పించాలని కలెక్టర్, తహసిల్దార్లకు సూచనలు అందజేయబడ్డాయి,ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మాధురి,ఆర్డీవోలు పాండు, దేవుజ, కలెక్టరేట్ ఏఓ ఆంథోనీ,ఎన్నికల విభాగ పర్యవేక్షకులు విజయలక్ష్మి, వివిధ మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై వేటు ఖాయం...

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ కార్యదర్శిని కలసిన ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, జగదీష్ రెడ్డి, కేపీ వివేకానంద,స్పీకర్ కు బిఆర్ఎస్ నిర్ణయాన్ని వెల్లడించారు,స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పిన పార్టీ మారలేదు అంటున్నారని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు,కాంగ్రెస్ సమావేశాలకు వెళ్తూ బిఆర్ఎస్ లోనే ఉన్నామని అంటున్నారు,10 మంది ఎమ్మెల్యేలు ఎన్ని డ్రామాలు వేసిన రాష్ట్ర ప్రజలు అందరూ చూస్తున్నారు,పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు తప్పదు ఉప ఎన్నికలు రావడం ఖాయం అని అన్నారు.




# వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముట్టడి...

## వికలాంగుల కు 6000/- పింఛన్లు పెంచాలి.

## వృదులకు, వితంతువులకు, ఒంటరి మహిళా లకు 4000/- పింఛన్లు పెంచాలి.

## ప్రభుత్వం ఇచ్చిన ఆమీలను వెంటనే అమలు చేయాలి.

## దేవరంపల్లి అశోక్ విహెచ్ పిఎస్ జిల్లా కన్వీనర్ - మండల్ ఇంచార్జ్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**కొండాపూర్/మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయుత పింఛన్ దారుల హక్కుల పోరాట సమితి మరియు ఎం ఆర్ పి ఎస్ అనుబంధం సంఘాల ఆధ్వర్యంలో మండల్ కేంద్రం నందు సోమవారం నాడు ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం అందరికి పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చిన, 22నెలలు గడిచిన వికలాంగులకు 6000/-, వృదులకు, ఒంటరి మహిళలకు,4000/- గీత, నేత కార్మికులకు మరియు కండర క్షీనత గలబాధితులకు 15000/- పెంచాలని డిమాండ్ చేస్తున్నం. అనంతరం ఎం ఆర్ ఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ జిల్లా కన్వీనర్ దేవరంపల్లి అశోక్, వి హెచ్ పి ఎస్ నాయకులు ఆకుల పెద్ద వెంకటేశం, వెంకన్న,షేక్ ముజీబ్, కిషన్, పుల్లయ్య,ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు సడాకుల కృష్ణ మాదిగ, జార్జ్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం.

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 36 ఫిర్యాదులు స్వీకరణ:

## జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే




**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 15 (ప్రజాబలం ప్రతినిధి)**ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్, తెలిపారు.ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 36 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడిగా పంచలింగాల్ సురేష్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్15( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి / మర్పల్లి ఎస్టి ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తూఉత్తమ ఉపాధ్యాయులుగా నియమితులైన బి సురేష్, ని ఘనంగాసన్మానం చేశారు ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో పంచలింగాల్ సురేష్ ఎన్నిక కావడం పట్ల సహెూదరులు మరియు స్నేహితులు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తపరిచారు నేటి సమాజంలో టీచర్ అంటేనే గౌరవమైన ఉద్యోగం ఒక టీచర్ అయినా ఒక లాయర్ అయినా ఒక ఎంబీబీఎస్ అయినా ఒక యాక్టర్ అయినా ఒక కలెక్టర్ అయిన తీర్చిదిద్దేది కేవలం టీచర్ అనేది నిజం ఇలాంటి టీచర్లకు చేతులెత్తి ధన్యవాదాలు తెలిపాలి ఉపాధ్యాయులు మన మండలంలో ఉన్న పిల్లలకి చక్కటి విద్యాబోధన చేసి గురుకులాలలో నవోదయలో బాసరలో ఇలా అనేక విద్యా పాఠశాలరంగాల్లో మన మండల్ పిల్లలు కూడా ఉండాలని ఇంకా నాణ్యమైన విద్య విద్యార్థులకు మండలాధికారి ఆధ్వర్యంలో అనేక సూచనలు సలహాలు తీసుకొని జ్ఞానము అనే వెలుగు విద్యార్థులకు బంగారు బాటలో నడిపించాలని కొందరు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తపరిచినట్టు తెలిపారు

# సీఎం చంద్రబాబు అలోచనలకు అనుగుణంగా

# జిల్లా కలెక్టర్లు ఎదగాలి

## ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలు అందచేయాలి

## మంత్రి పయ్యావుల కేశవ్

అమరావతి రాష్ట్ర సచివాలయంలో జరిగిన 4 వ జిల్లా కలెక్టర్ల సమావేశం లో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రసంగించారు. ప్రభుత్వ ముఖ చిత్రాన్ని క్షేత్ర స్థాయిలో ప్రతిభవించే విధంగా జిల్లా కలెక్టర్ కృషి చేయాలి. కొత్త విషయాలను కొత్తగా ఆలోచించే ఎనర్జీ, జీల్ ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పని చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ముఖ్య మంత్రి ఉన్నత స్థాయి ఆలోచనలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ ఎదగాలి, ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలు అందచేయాలి. ఏ ప్రభుత్వంలోనూ ప్రణాళిక శాఖలకు ఎవరు అంతగా ప్రాధాన్యత నివ్వరు, కానీ ఈ ముఖ్య మంత్రి ఎంతో ఉన్నతంగా ఈ శాఖను వినియోగించు కోవడం వల్ల జీఎస్బీపీ సాధనలో దేశంలోనే ప్రథమ స్థానంలో రాష్ట్రాన్ని నిలపడం జరిగింది. జాతీయస్థాయి జీఎస్బీపీ 8.8% ను అధిగమిస్తూ రాష్ట్ర జీఎస్బీపీ 10.8% ని సాధించడం జరిగింది. వినూత్న ఆలోచనలతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో సమూల మార్పులు తీసుకు వస్తూ రాష్ట్ర ఆదాయాన్ని, సంపదను సృష్టించడం జరుగుతున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రిని స్ఫూర్తిగా తీసుకుంటూ జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో అంకితభావంతో పనిచేస్తూ 2026 కార్యచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేస్తూ ప్రజల సంతృప్తి స్థాయిని పెంచాలని పిలుపునిచ్చారు.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మ దిన సందర్భంగా మేగ రక్తదాన శిబిరం



ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 15: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సేవ పక్షంలో భాగంగా సోమవారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఎమ్ కన్వెన్షన్ హాల్ లో బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్త దాన శిబిరాన్ని ముఖ్య అతిథిగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ వచ్చి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజి రెడ్డి మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున యువత రక్త దానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం దండేపల్లి, లక్షెట్టిపేట,హాజపూర్ మండలలా,మంచిర్యాల, లక్షెటిపేట మున్సిపాలిటీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ మూసివేత పై ప్రభుత్వ స్పష్టత ఇవ్వాలి.
## ఎన్ని నెలల్లో ఆలయ పునరుద్ధరణ చేస్తారో శ్వేత పత్రం విడుదల చేయాలి.
## బిజెపి నాయకుడు ప్రతాప రామకృష్ణ డిమాండ్.



వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధిలో భాగంగా భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పిస్తుండడంతో రాజన్న ఆలయం మూసివేత పై ప్రభుత్వం వెంటనే స్పష్టతనివ్వాలని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సందర్భంలో దసరా పండుగ తర్వాత రాజన్న ప్రధాన ఆలయం మూసివేస్తామని తెలిపారని, దసరా పండుగ తర్వాత నా, లేదా దసరా పండుగకు ముందు అనేది శ్వేత పత్రం విడుదల చేయాలని, రాజన్న ఆలయ పునరుద్ధరణ పనులు ఎన్ని నెలల్లో పూర్తి చేస్తారో వివరణ స్పష్టంగా ఇవ్వాలని, అభివృద్ధిలో భాగంగా గుడి లోపల దర్గాను కూడా మార్చాలని, దర్గాను ముట్టుకోకుండా హిందూ దేవాలయాల విగ్రహాలను ముట్టుకుంటే ఊరుకునేది లేదని, దేవాలయ మూసివేతతో ప్రత్యక్షంగా 500 కుటుంబాలు, పరోక్షంగా మూడు వేల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ఎలాంటి భరోసా కల్పిస్తుందని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే దేవాలయ అభివృద్ధిని ఎన్ని నెలల్లో పూర్తి చేస్తారు. స్పష్టంగా తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ బిజెపి నాయకులు రేగుల మల్లికార్జున్, కిష్ట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్. నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి
## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ



ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్15 (ప్రజాబలం) ఖమ్మం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితా సవరణలకు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) చేయడం జరుగుతుందని రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్. చేయడం జరిగిందని అన్నారు ఎస్.ఐ.ఆర్. నిర్వహణపై మాస్టర్ ట్రైనర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన









కల్పించాలని అన్నారు సీఈ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ 2002 ఎస్.ఐ.ఆర్. తరువాత ఓటు హక్కు సంక్రమించిన ప్రతి ఒక్కరి వివరాలు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహ రావు ఎన్నికల విభాగం సూపరిండెంట్ ఎం.ఏ. రాజు కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## విజయవాడలో హిజ్రాలపై చర్యలు తీసుకోవాలని ఆందోళన

విజయవాడలో ఈ నెల 13వ తారీకు హిజ్రాల దాటికి ఓ మహిళ ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన విషయం తెలిసినదే. ఈ ఘటనలో మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు సోమవారం అప్పగించారు. మృతదేహంతో బంధువులు గిరిపురం సెంటర్ వద్ద ఆందోళన చేపట్టారు. హిజ్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని మృత దేహంతో రోడ్డుపై బైఠాయించారు. సమాచారం తెలుసుకున్న మాచవరం పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వారితో చర్చలు జరిపారు.

## భారత దేశం గర్వించదగ్గ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య
## మందమర్రి జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ





ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 15:భారత దేశం గర్వించదగ్గ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని మందమర్రి ఏరియా జి. ఎం ఎన్ రాధాకృష్ణ అన్నారు. సోమవారం మందమర్రి జి. ఎం కార్యాలయంలో భారత రత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం సందర్భంగా ఇంజినీర్స్ డే ను అత్యంత ఘనంగా జనరల్ మేనేజర్ సమావేశం మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ, జి. ఎం సిపిపి ఏ. మనోహర్ లు పాల్గొని పుష్పాంజలి ఘటించారు. అనంతరం జి.ఎం మాట్లాడుతూ, శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం సెప్టెంబర్ 15 ను ఇంజనీర్స్ డే గా జరుపుకుంటున్నామని వారన్నారు. బెంగళూరు దగ్గరలో మద్దెనహళ్లిలో పేద కుటుంబంలో జన్మించిన విశ్వేశ్వరయ్య పూర్వీకులు తెలుగువారు కావడం గొప్ప విషయం అన్నారు. భారత దేశం గర్వించే ఇంజినీర్ అనీ, వారి స్ఫూర్తితో దేశ నిర్మాణంలో అందరూ భాగం కావాలని, ప్రపంచ స్థాయిలో తన ప్లానింగ్ లకు కట్టడాలకు గుర్తింపు సాధించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ క్వాలిటీ మజుందార్, జి ఎం అండర్ గ్రౌండ్స్ రఘు రామిరెడ్డి, జనరల్ మేనేజర్ ఓసిపి సూర్యనారాయణ రాజు, గనుల డిపార్ట్మెంట్ల ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.





## సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత ఉత్సవ్ కార్యక్రమాలు...

### "స్వచ్ఛత ఉత్సవ్" కార్యక్రమాల విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య .
### స్వచ్ఛత హి సేవ 2025స్వచ్ఛత ఉత్సవ్ గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్.



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలోని స్వచ్ఛత ఈ సేవ 20 25 లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు స్వచ్ఛత ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న స్వచ్ఛత హి సేవ 2025 కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వచ్ఛత హి సేవ 2025స్వచ్ఛత ఉత్సవ్ గోడ పత్రికను ఆవిష్కరించారు .
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ :- స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమాల విజయవంతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు పట్టణాలలో ప్రజలకు పారిశుద్ధ్యం పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం వ్యర్థాల తొలగింపు స్వచ్ఛ శ్రామికుల సంక్షేమం పర్యావరణహితమైన పండుగల ను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన గ్రామాలు, పరిశుభ్రమైన భారత్ అనే సంకల్పం నెరవేర్చడం లక్ష్యంగా స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా రూపొందించిన కార్యక్రమాలు ప్రతి గ్రామపంచాయతీలో తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛ ఉత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటగా స్వచ్ఛత లక్ష యూనిట్ల మ్యాపింగ్ కార్యక్రమం చేపట్టాలని ఇందులో జిల్లాలో పెద్ద మొత్తంలో పేర్కొన్న వ్యర్థాల ప్రదేశాలను గుర్తించి ఎస్ హెచ్ ఎస్ 2025 పోర్టల్ లో భౌగోళిక స్థానం గుర్తించడం ఫోటోలు ప్రగతి నివేదికలను అప్లోడ్ చేయడం గుర్తించిన ప్రదేశాలలో శాశ్వతంగా శుభ్రంగా ఉపయోగకరంగా మార్చేలా ఏర్పాటు చేయడం చేపట్టాలన్నారు.
ఈ ఏడాది స్వచ్ఛ భారత్ మిషన్లో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన కార్యకలాపాలు జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.
1. స్వచ్ఛత లక్ష్య యూనిట్ల మ్యాపింగ్ %-% జిల్లాలో పెద్ద మొత్తంలో పేరుకుపోయిన వ్యర్థాల ప్రదేశాలను గుర్తించి 2025 పోర్టల్లో భౌగోళిక స్థానం, ముందుమీద-తరువాత ఫోటోలు, ప్రగతి నివేదికలను అప్లోడ్ చేయాలి. ఈ ప్రదేశాలను శాశ్వతంగా శుభ్రంగా, ఉపయోగకరంగా మార్చాలి.
2.పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాలు హెల్త్ సబ్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పర్యాటక ప్రాంతాలు ప్రార్థన మందిరాలు ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టడం.
3. స్వచ్ఛ శ్రామికుల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహించడంతోపాటు వారికి పిపిఇ కిట్లను పంపిణీ చేయడం వారికి సంబంధిత ప్రభుత్వ పథకాల లింకేజీలు అందించడం నిర్వహించాలి.
4. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువులతో పర్యావరణహిత పండుగలు జరిపేలా ప్రజలకు అవగాహన కల్పించడం, నదీ తీర ప్రాంతాల , చెరువు తీర ప్రాంతాలు శుభ్రత, స్వచ్ఛ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించడం, గ్రామాలలో స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేయడం, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన నిర్వహించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలి స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించడం, ఇంటింటి ప్రచారం నిర్వహించడం, స్వచ్ఛత ర్యాలీలు నిర్వహించడం, సైకిల్ యాత్రలు, స్వచ్ఛత ప్రమాణస్వీకారం, విద్యార్థుల కోసం చిత్రలేఖనం ,వ్యాసరచన, నాటక పోటీలు నిర్వహించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలి. స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17వ తేదీన ప్రచారం ప్రారంభించడంతో గ్రామాలలో పెద్ద ఎత్తున శుభ్రత కార్యక్రమాలు ప్రారంభించడం చేయాలన్నారు. సెప్టెంబర్ 25వ తేదీన ఒకరోజు ఒక గంట శ్రమదానం ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించి ఈ డ్రైవ్ లో స్వచ్ఛ శ్రామికులను సన్మానించే కార్యక్రమం నిర్వహించాలన్నారు. జిల్లాలో ఈ స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేస్తే అందుకోసం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు . జిల్లాలో ఈ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు పలు చర్యలు తీసుకుంటున్నారు. ఇంటింటి ప్రచారం, డిజిటల్ %c% సోషల్ మీడియా ప్రచారం, స్థానిక భాషల్లో లోగోలు, బ్యానర్లు, క్రియేటివ్ వినియోగం జరుగుతుంది,సంస్కృతిక సారధి కళాకారుల ద్వారా గ్రామస్థాయిలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండలాలలో గ్రామాలలో జరుగుతున్న కార్యక్రమాల వివరాలు ఏ రోజుకు ఆ రోజు తప్పనిసరిగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి సాయంత్రం 5 గంటల లోపు నివేదికలు అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ,చంద్రశేఖర్ ,మాధురి ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ,డి ఆర్ ఓ పద్మజారాణి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు ,పంచాయత్ రాజ్ అధికారులు ,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు

ఖమ్మం కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు బయటపడింది. ఇరువర్గాలు కర్రలతో పరస్పర దాడులు జరుపుకున్నాయి. ఘటనలో ఒక వ్యక్తి చెవి తెగిపోయింది. ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలో వర్గపోరు నేపథ్యంలో పార్టీ నేతలు కర్రలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. స్న ఒక వ్యక్తి చెవి తెగిపోగా, మరో వ్యక్తిని మహిళలు చెప్పులతో కొట్టారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని అందరిని చెదరగొట్టారు.

## ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల చెల్లింపు జాప్యంతో, కాలేజీల బంద్ పిలుపు వలన 13 లక్షల మంది విద్యార్థుల ఆందోళన.

### తక్షణమే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 8 వేల కోట్లు చెల్లించాలి.

### బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ డిమాండ్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాల నుండి విద్యార్థులకు సంబంధించిన ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్ బకాయిల చెల్లింపు లో జాప్యం చేస్తుండడం వల్ల, పలు ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థి సంఘాలు పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం, కాలేజీల బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలల యజమాన్యాలు మూకుమ్మడిగా కళాశాలలను మూసివేయడంతో, విద్యార్థులు రోడ్డున పడనున్నారని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ తన ఆవేదనను వ్యక్తపరిచారు.

రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు సుమారు 8000 కోట్లు చెల్లింపులు తీవ్ర జాప్యం మూలంగా, కళాశాల యాజమాన్యాలు మూకుమ్మడిగా కళాశాలలో సోమవారం నుండి బంద్ ప్రకటించడంతో, విద్యార్థుల బంగారు భవిష్యత్ అగమ్య గోచరంగా మారనున్నదని, విద్యార్థులు రోడ్డుపై పడే ప్రమాదం ఉందని, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విషయంలో సోమవారం మళ్లీ కళాశాల యజమాన్యాలతో జరుపనున్న చర్చల్లో, కళాశాల యజమాన్యాల డిమాండ్స్ ని ప్రభుత్వం వెంటనే అంగీకరించి, కాలేజీ యజమాన్యాలకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిలను చెల్లించి, యధావిధిగా కళాశాలలు నడిచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పొలాస నరేందర్ కోరారు.

## నేడే రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం.

### మాదిగల ఆత్మీయ సభను విజయవంతం చేయాలి, జిల్లా కోర్ కమిటీ సభ్యుడు జింక శ్రీధర్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ లో మాదిగల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15 వ తేదీన మాదిగ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మరియు శాసనసభ్యులకు నిర్వహించే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ ఆవరణలో వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా లో మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజు మధ్యాహ్నం 12 గంటలకు అంబేద్కర్ విగ్రహం నుండి కే కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ వద్దకు ర్యాలీ నిర్వహించిన అనంతరం కే కన్వెన్షన్ హాల్లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ హరి శాసనసభ్యులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మాదిగ రక్త బంధువులందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్, బోయినపల్లి సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, కోర్ కమిటీ సభ్యులు బొడ్డు నారాయణ, జింక శ్రీధర్, గుడిసె మనోజ్ కుమార్, మల్లారం హరీష్, లక్కీ దినకర్, నేదూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల పాపం బిఆర్ఎస్ దే, ప్రభుత్వ విప్ ఆది.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల పాపం ముమ్మాటికి భారత రాష్ట్ర సమితి దేనని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం నాలుగేళ్ల పాటు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించలేదని విమర్శించారు. నాలుగేండ్లు బకాయిలు పెండింగ్ లో ఉంచడం వల్లే ఇప్పుడు ప్రభుత్వం పై భారం పెరిగింది అని తెలిపారు. పల్లెల్లోనే కాదు, పట్టణాల్లోనూ భారత రాష్ట్ర సమితికి ప్రజల ఆదరణ లేదన్నారు. దుర్గం చెరువు పై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం తప్ప, తెలంగాణకు ఆ పార్టీ చేసిందేమీ లేదని ఆయన ఆరోపించారు. కేటీఆర్ భాష, సంస్కృతి బాగాలేదని, సీఎం పై వ్యక్తిగత దూషణలు సరికాదన్నారు.

యూరియా విషయంలో భారత రాష్ట్ర సమితి దుష్ప్రచారం చేస్తుందని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. సరిపడా యూరియాను ఇవ్వని కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని ఆయన నిలదీశారు. రైతుల పక్షాన మోడీని, కేంద్రాన్ని భారత రాష్ట్ర సమితి నేతలు ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. అవినీతి కేసుల్లో ఇరుక్కున్న ఆ పార్టీ నేతలు భాజపాకు భయపడుతున్నారని ఆరోపించారు. కేంద్రాన్ని ప్రశ్నిస్తే కేసులు బిగిసుకుంటాయని భారత రాష్ట్ర సమితిలో భయం పట్టుకుందని ఆయన వ్యాఖ్యానించారు.

## రాజన్న ఆలయంలో ఇంజనీర్స్ డే సందర్భంగా సిబ్బందికి సత్కారములు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఇంజనీర్స్ డే సందర్భంగా రాజన్న ఆలయ ఇంజనీరింగ్ సిబ్బందిని, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎల్, రమాదేవి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొని ఇంజనీరింగ్ సిబ్బందిని అభినందించారు.

## భీమేశ్వర ఆలయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన రాజన్న ఆలయ ఈవో.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అనుబంధ దేవాలయం అయినా భీమేశ్వర ఆలయాన్ని రాజన్న ఆలయ ఈవో రమాదేవి క్షేత్రస్థాయిలో పరిశీలించింది. శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ అభివృద్ధికి నోచుకుంటున్న తరుణంలో భక్తులకు అనుబంధ దేవాలయమైన భీమేశ్వరాలయంలో దర్శన సౌకర్యం అందించాలని సంకల్పంతో సాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా భీమేశ్వరాలయం, వీఐపీ రోడ్డు, భీమేశ్వర సదన్, శంకర మఠం, వేద పాఠశాల వంటి పలు ప్రదేశాలను సందర్శించి పనుల పురోగతి గురించి అర తీశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఇంజనీర్ విభాగం సిబ్బంది మరియు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయానికి వచ్చే భక్తుల రక్షణకు పోలీస్ శాఖ పటిష్ట చర్యలు.

### ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాలు, క్యూ లైన్ మేనేజ్మెంట్ పై ప్రత్యేక దృష్టి.

### భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు.

### జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆలయ భద్రత, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన భద్రత ఏర్పాట్లపై వివిధ శాఖల సమన్వయంతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేములవాడ ఆలయానికి వచ్చే భక్తుల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనాన్ని పూర్తి చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు ఆయన ఆదేశించారు. ఆలయ ప్రాంగణం, గోపుర ద్వారాలు, క్యూలైన్లు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రధాన వీధులలో సీసీ కెమెరాలను విస్తృతంగా అమర్చాలన్నారు. భక్తులు క్యూ లైన్ లలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తూ నిత్యం పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, ప్రధాన రహదారులలో డైవర్షన్ ప్లాన్ సిద్ధం చేసి అమలు చేయాలని సూచించారు. వాహన పార్కింగ్ ప్రాంతాలలో ప్రత్యేక సిబ్బందిని నియమించి, వాహనాలను క్రమ బద్ధంగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, రాజన్న ఆలయ ఈవో రమాదేవి, ఆలయ ఉద్యోగులు, వేములవాడ స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వేములవాడ పరిసర ప్రాంతాలలో వరి, పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ మున్సిపల్ పరిధి పరిసర ప్రాంతాలలో వరి మరియు పత్తి పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలన చేయడం జరిగింది. వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు కార్తాఫ్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు లేదా లంబిడ సైహాల్లోత్రిన్ 400 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేయాలి, అలాగే బ్యాక్టీరియా తెగులు కోసం స్ట్రెప్టోమైసిన్ 40 గ్రాములు ఒక ఎకరానికి, మరియు పాముపుడ తెగులు కోసం ఎక్స్ కనాజోల్ 400 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలని వ్యవసాయ అధికారులు తెలియజేశారు.

పత్తిలో నీరు నిలిస్తే మొదట నీరు తీసివేయాలి, అదేవిధంగా దోమ నివారణకు ఆసిపేట్ 300 గ్రాములు మరియు గులాబీ రంగు పురుగు నివారణకు క్లోరోఫిరి ఫోస్ 400 గ్రాములు పిచికారి చేయాలని తెలిపారు.

అదేవిధంగా డిజిటల్ పంట నమోదు ప్రక్రియ మొదలైంది. అందరూ రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారితో నమోదు చేయించుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, వ్యవసాయ విస్తరణ అధికార రాజు, రైతులు పాల్గొన్నారు.

## మహిళ సాధించలేనిది ఏదీ లేదు.

తిరుపతి వికసిత భారత్ సాధన అనే లక్ష్యం దేశంలో మహిళల ప్రగతిపై ఆలోచనను మార్చిందని ఎంపి పురందేశ్వరి అన్నారు. సోమవారం నాడు ఆమె తిరుపతిలో జరుగుతున్నపార్లమెంటరీ మహిళా సాధికారత సదస్సులో మాట్లాడారు. పురందేశ్వరి మాట్లాడుతూ వికసిత భారత్ కోసం మహిళా అభివృద్ధి" 'జెండర్ రెస్పాన్సివ్ బడ్జెటింగ్' ఈ రెండు అంశాల పై డిబేట్ జరిగింది. . మహిళా ప్రజాప్రతినిధుల పాత్ర ఈ రోజుల్లో కీలకం అయ్యింది. నారీశక్తి వెనుక ఉండి నడపటం కాదు. ముందు ,మధ్యలో ఉండి నడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. చంద్రయాన్ లో మహిళల పాత్ర భారతీయుల విలువను పెంచిందని అన్నారు. రాష్ట్ర, కేంద్ర, కేంద్రపాలిత ప్రాంతాల మహిళా ప్రజాప్రతినిధుల అర్థవంతమైన ఆలోచనలు పంచుకోవటానికి సదస్సు వేదిక అయ్యింది. మహిళలు, ప్రజాప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చకు వచ్చాయి. ఆశా వర్కర్ నుంచి ఐ.ఎ.ఎస్ వరకు, గ్రామపంచాయితీ నుంచి పార్లమెంటరీ సభ్యురాలి వరకు మహిళల ఉనికి పెరుగుతోంది. స్వయం ఉపాధి 30 శాతం ఇటీవల పెరిగింది. 70 కేంద్ర ప్రభుత్వ పథకాలు ద్వారా, 400 పథకాలు రాష్ట్రాల్లో పథకాలు మహిళల ఉపాధికి అవకాశాలు ఉన్నాయి. ఇది ప్రారంభం మాత్రమే. ప్రతి రాష్ట్రంలోనూ మహిళా సాధికారత కమిటీలు ఏర్పడాలి.

# అంతర్ పంటల సాగుతో రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యం కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 15 (ప్రజాబలం)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంతర పంటల సాగుతో రైతులు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు సోమవారం ములకలపల్లి మండలం మూక మామిడి పంచాయతీ పరిధిలోని గుట్టగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకం (%వీ+చీ=జు+టా%) కింద చేపట్టిన వెదురు సాగును జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ రైతులు కనితి భద్రయ్య కనితి రాధా కనితి పొట్టమ్మల పొలాల్లో స్వయంగా వెదురు మొక్కలు నాటి గ్రామీణ వ్యవసాయ రంగంలో కొత్త అవకాశాలను సృష్టించేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు అనంతరం మొగరాల గొప్ప గ్రామంలో రైతు కీసర సుజాత వెదురు సాగును మొక్కను నాటి ప్రారంభించారు అనంతరం కుంద్రు వెంకటమ్మ ఎకరం పొలంలో సాగు చేస్తున్న మునగ తోటను గడ్డం వారి గుంపు గ్రామంలో రైతు కొమ్ము బుచ్చన్న సాగు చేస్తున్న రెండెకరాల మునగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్


ప్రతి రైతు సంప్రదాయ పంటలతో పాటు కొత్త పంటలను ప్రయత్నించాలి. అంతర్ పంటల సాగు ద్వారా తక్కువ భూమిలోనూ అధిక ఆదాయం పొందవచ్చు ఆయిల్ పామ్ తోటల్లో మునగ బెండలను వేసుకుంటే అదనపు ఆదాయం వస్తుంది. వెదురు సాగులో పెసలు, బొబ్బర్లు, మినుములు, రాగి వంటి పంటలు వేసుకుంటే కుటుంబ ఆదాయం మరింతగా పెరుగుతుంది అని అన్నారు.

రైతు వేసే ప్రతి పంట కేవలం మీ కుటుంబానికే కాదు, గ్రామ ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడుతుంది. కొత్త పంటలపై నమ్మకం పెట్టుకుని సాగు చేస్తే తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయి. వెదురు సాగుకు మార్కెట్లో డిమాండ్ ఎక్కువగా ఉంది. మీరు పండించే వెదురును బెండలంపాడు బ్యాంబు క్లస్టర్ ద్వారా తయారీ ఉత్పత్తులకు వినియోగించి సులభంగా మార్కెటింగ్ చేయవచ్చు. దీని ద్వారా మీరు స్థిరమైన ఆదాయం పొందడమే కాకుండా గ్రామంలోనే ఉపాధి అవకాశాలు కూడా సృష్టించ వచ్చు అని అన్నారు

ఈ పర్యటనలో కలెక్టర్ మూక మామిడి గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించి సంబంధిత అధికారులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు ఈ పర్యటనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తాసిల్దార్ గన్యా నాయక్ ఎంపీ ఓ వెంకటేశ్వర్లు ఏటీఎం వెంకయ్య, ఏపీవో హుస్సేన్, ఎల్ డి ఎం సమ్మక్క మరియు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# వాస్తవాలతో పోలీసు కమిషనర్ ను కలసిన బి.ఆర్.ఎస్ నాయకులు






**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 15 సెప్టెంబర్ 2025.** మణికొండ మునిసిపల్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ యొక్క సర్వసభ్య సమావేశం శనివారం 13 తేదీన ఉదయం జరిగినది, వెంకటేశ్వర కాలనీలో చిచ్చు పెట్టడానికి శతవిధాల ప్రయత్నం గావిస్తు పలు దఫాలు కాలనీకి రావడం చేస్తున్న మాజీ మునిసిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ అదే మాదిరి కాంగ్రెస్ ముసుగులో వెంకటేశ్వర కాలనీ ప్రక్కన గల పాయినీర్ కాలనీ నివాసి, ఆల్ కాలనీ ఫెడరేషన్ కోశాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఆల్కపూర్ నివాసి యాక్సెంచర్ ఉద్యోగి అయిన ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు అర్వపల్లి లక్ష్మీనరసింహం అలియాస్ వంశీ అండ దండలతో ప్రత్యర్థి వర్గంగా రెండవ అసోసియేషన్ ఏర్పాటు కావడం అందుకుగాను అధ్యక్షుడుగా ఏం.రాజ్ కుమార్ కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలో కాలనీ మొదటి నుండి ఉన్న వెంకటేశ్వర కాలనీ సర్వసభ్య సమావేశానికి వీరీ అనుచర బృందంతో కూడ బలుక్కొని రావడంలో వారి దురుద్దేశం తేట తెల్లమౌతున్నది. గత శాసనసభ ఎన్నికలలో ఉపేందర్నాథ్, షేక్ ఆరిఫ్ వారి స్నేహ బృందంతో ప్రస్తుత శాసన సభ్యునికి మద్దతు తెలుపడం వల్ల అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి, మణికొండ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ కు కంటగింపు కాగా, అంతే కాకుండా గత ఐదు సంవత్సరాల కాలంలో మణికొండ మునిసిపాలిటీలో జరిగిన అవినీతిలపై, అక్రమ కట్టడాలపై, ప్రభుత్వ స్థలాల కబ్జాల గురించి సంబంధిత అధికారులకు, హైడ్రా కమిషనర్ తది తరులకు ఉపేందర్నాథ్, షేక్ ఆరిఫ్ లు పిర్యాదు చేయడం అందుకు అధికారుల జోక్యంతో వీరికి ఇబ్బంది కలుగడం వల్ల కూడా వీరిద్దరిపై కక్షసాధింపు చేయడానికి కొందరిని ఉసికొల్పడం వలన ఉద్దేశ పూర్వకముగా సర్వసభ్య సమావేశంలో గొడవ జరిగినది. ఇట్టి దొమ్మి సమయంలో ఉపేందర్నాథ్ స్టేజీపై ఉండి ప్రేక్షక పాత్రవహిస్తూ పోలీస్ 112 కి ఫోన్ ద్వారా కంప్లైంట్ చేయడం జరిగినదని ప్రత్యయముగా ఐ.డి నంబర్ 20250001711207 గా కేసు ఫైల్ అయినట్టు తెలియ జేసినారు, ఇక షేక్ ఆరిఫ్ ఆ దరిదాపుల్లో లేనే లేడనే విషయం మరియు ఏం.విశ్వనాథ్, ఏం.కోటేశ్వర రావులు ఇద్దరు దొమ్మినీ ఆపడానికి శతవిధాల ప్రయత్నించినట్లు సీ.సీ కెమెరాల ద్వారా తెట తెల్లమైయినను వాటిని పరిశీలించకుండా నార్సింగి పోలీసులు వెనక ముందు ఆలోచించక సరియైన సమాచారం సేకరించకుండా సంబంధిత దొమ్మికి కారణ భూతులను ఏక మొత్తంగా వదిలి అమాయకులపై కేసు నంబర్ 1795 / 2025 నమోదు చేయడం వింతగా ఉందని స్థానిక బి.ఆర్.ఎస నాయకులు వాపోయారు. క్రొత్తగా వెలసిన అసోసియేషన్ సమావేశాలలో కానీ ఇతరాత్ర ఎప్పుడూ కూడా ఉపేందర్నాథ్, షేక్ ఆరిఫ్ లు వారి మధ్య జోక్య%శీ% చేసుకోలేదని అయినను వారు సర్వసభ్య సమవశానికి విచ్చేసి దొమ్మి కావడానికి కారణ భూతులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, గత పది సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ఎప్పుడూ కూడా సంయమనం పాటిస్తూ ప్రజా సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు కొనసాగగా ప్రస్తుత తరుణంలో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆగడాలకు, వారు పెట్టించే పోలీసు కేసులకు భారత రాష్ట్ర సమితి పార్టీ గులాబీ దళ సైనికులు ఎట్టి పరిస్థితుల్లో భయపడేది లేదని పైపెచ్చు అవసరమైతే ఉద్యమ స్పూర్తితో మళ్ళీ ఒకసారి ముందుకు సాగడానికి స్థానిక మణికొండ నాయకత్వం వెనుకాడరణి తెలియ పరుస్తూ ఇకముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇట్టి దుశ్చర్యలను మానుకోని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు తలపెట్టాలని స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు హితవు పలుకడం జరిగినది. ఇట్టి పరిణామాల ఎఫ్.ఐ.ఆర్ కాపీ జత పరుస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు వివరముగా వ్రాసిన వ్రాత పూర్వక ప్రతిని పోలీస్ కమిషనర్ కి ఇస్తూ వారి దృష్టికి తీసుకెళ్లడం తత్వార న్యాయ సమ్మత విచారణ చేపట్టాలని విన్నవించు కోవడం జరిగినది, అందుకు కమిషనర్ సానుకూలంగా ప్రతిస్పందించారు.

## తక్షణమే వేతనం చెల్లించాలి

విశాఖపట్నం విశాఖ ఉక్కు కార్మికులకు తక్షణమే వేతనం చెల్లించాలని స్టీల్ సిఐటియు గౌరవ అధ్యక్షులు జె అయోధ్యరామ్ డిమాండ్ చేశారు. నేడు స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో ఉక్కు ప్రధాన పరిపాలన భవనం ఎదుట కంచాలు కొట్టి తమ నిరసనలు ఉక్కు కార్మికులు, ఉక్కు మహిళలు తెలియజేశారు. ధర్నాకు అధ్యక్షులుగా స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటిదాస్ వ్యవహరించారు. ఈ ధర్నా ను ఉద్దేశించి జె అయోధ్య రామ్ మాట్లాడుతూ ఉక్కు కార్మికులకు జీతాలు చెల్లించామని కేంద్ర మంత్రివర్యులు ప్రకటించడం అత్యంత దుర్మార్గమని ఆయన అన్నారు. ఉక్కు కార్మికులకు గత సంవత్సర కాలంగా పూర్తి జీతాలు చెల్లించకుండా యాజమాన్యం మొండి వైఖరిని ప్రదర్శిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. జీతాలు చెల్లించమని అడిగిన కార్మిక నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తూ షోకాజ్ నోటీసులు ఇచ్చే ప్రయత్నం తక్షణం విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు వాస్తవ విషయాలను గ్రహించి కేంద్రం పైన స్టీల్ యాజమాన్యం పైన తగిన సూచనలు ఇచ్చి తక్షణమే వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి

### డయల్ 100 నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించి బాధితులకు అండగా నిలబడాలి

### నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 15 (ప్రజాబలం)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు గంజాయి వంటి మత్తు పదార్థాలు మట్కా జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు జిల్లా వ్యాప్తంగా హాట్






స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయిభాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు అనంతరం వర్టికల్స్ వారీగా ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను మరియు జిల్లాలోని సిఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్ ) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి :: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

### 2002 ఓటరు జాబితాను ప్రస్తుత జాబితా తో పోల్చాలి

### స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ




**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ -15(ప్రజాబలం ప్రతినిధి)** స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఈ వీ.సి. లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, దొంగ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని, మన తెలంగాణ రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు.

ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని, ప్రతి బి.ఎల్.ఓ దగ్గర 2002 ఎస్.ఐ.ఆర్, 2025 ఎస్.ఎస్.ఆర్ హార్డ్ కాపీలు ఉండాలని, ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్ గా సమావేశాలునిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి నగేష్ వేములవాడ సిరిసిల్ల ఆర్డీవోలు రాధాబాయి వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బస్సులో మంటలు.. తప్పిన పెను ప్రమాదం

ఆదిలాబాద్ ఇచ్చోడ సమీపంలో సోమవారం ఆదిలాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నిజామాబాద్ వెళ్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులందరినీ సురక్షితంగా బయటకు దించడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపులోకి తెచ్చారు.

# ఆస్తికోసం నన్ను బెదిరిస్తున్నారు మాకు ప్రాణ హాని నుంచి రక్షణ కల్పించండి మహాప్రభో

## బాధితురాలు చేకూరి నాగేంద్రమ్మ



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 15 (ప్రజాబలం)** ఖమ్మం ఆస్తికోసం నన్ను బెదిరిస్తున్నారు. మాకు ప్రాణ రక్షణ కల్పించాలని ఖమ్మం నగరం విడివోస్ కాలనీ వాసి చేకూరి నాగేంద్రమ్మ (భర్త సత్యం బాబు(లేట్)) వేడుకున్నారు. నిన్న ఖమ్మం కిన్నెర హెరీటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మాకు శ్రీధర్ శేఖర్ అనే ఇద్దరు కుమారులు ఉ న్నారు. వారిద్దరిని మంచిగా పెంచి పెద్ద చేసి విద్యా బుద్ధులు నేర్పించి వివాహాలు చేసినాము. నా భర్త చాలా ఏండ్లు కష్టపడి తన స్వార్జితంగా పెద్ద మొత్తంలోనే స్థిరాస్తులు కూడా బెట్టాడు. చిన్న కుమారుడికి వివాహం చేసిన కొద్ది రోజులకే అతని స్వభావంలో మార్పు వచ్చింది. అతని మామ అయిన డోర్నకల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన వియ్యంకుడు జోక్యం మా కుటుంబ వ్యవహారాలలో క్రమంగా ఎక్కువయ్యింది. 2014 సం. లోనే సిరాస్తి గొడవలు సృష్టించాడు. అతను చెప్పింత ఆస్తి తన కూతురు అల్లుడు పేర్లతో నా భర్త యొక్క స్వార్జిత ఆస్తిని వ్రాసి ఇవ్వాలని నానా రకాలుగా వత్తిడి తెచ్చాడు. తర్వాత వారు ముగ్గురు కలిసి మానసిక వేదింపులకు గురి చేశారు. ఖమ్మంలో పేరున్న కొందరు పెద్దలు జోక్యం చేసుకుని సర్దుబాటుకు ప్రయత్నించారు. యంయల్ పార్టీకి చెందిన నాయకుడు వంటి వారు మధ్యే మార్గంగా నా చిన్న కుమారుడికి రూ.75 కోట్ల విలువైన ఆస్తిని రాసి ఇచ్చేవిధంగా ఒప్పందం చేసినారు ఇరు పక్షాలు ఒప్పుకున్నాము. కాని కొద్ది రోజులకే అందుకు విరుద్ధంగా మా చిన్న కుమారుడు అతని భార్య సుజాత అతని మామ కలిసి గొడవలు లేవదీశారు. అయినప్పటికీ మరి కొందరు పెద్దలు కూడా కలిసి రూ.85 కోట్ల ఆస్తి ఇచ్చే విధంగా 2023 సం. లోనే ఒప్పందం చేశారు. ఇరు పక్షాలు ఒప్పుకున్నారు. మళ్ళీ దానిని కూడా కాదని నా భర్తను అవమానకరంగా తిట్టడం బెదిరించడం కొట్టడం చేశారు. ఇవన్నీ తట్టుకోలేని నా భర్త మరణ వాగ్మూలం వ్రాసి ది.02-12-2024న వృధ్ధాప్యంలో ఆత్మహత్య చేసుకున్నాడు. నేను ఒంటరి దానను అయి పోయాను. తర్వాత నా పెద్ద మనమడి పెండ్లి సమయంలో కూడా వచ్చి ఇదే ఆస్తి తగాదా చేసి ఆటంకపరిచి బంధు మిత్రులందరిలో అవమానించారు. ది.11-09-2025న నా చిన్న కోడలు సుజాత రైఢీల్లాగా వ్యవహరించే మరో ముగ్గురు మహిళలను పదిమంది వరకు పురుషులను తన వెంటబెట్టుకుని నా యింట్లోకి వచ్చింది. వృధ్ధురాలిని అని చూడ కుండా నా చిన్న కొడుకు తన భార్య కూడా ఏమే ఇష్టం వచ్చినట్లు బండ బూతులు తిట్టారు. ఇంట్లో అంతటా వెతికి అన్ని రకాల తాళం చెవులు తీసుకున్నారు. నన్ను ఇంట్లో నుండి బయటకు వెళ్ళమని బెదిరించారు. ఇప్పుడు కూడా వారంతా నా పెద్ద కుమారుడి ఇంట్లోనే ఉ న్నారు. అతన్ని కొట్టారు. లోపలి నుండి గేట్ తాళం వేసుకున్నారు. మాకు మంత్రి అండ ఉ న్నది. పోలీసులుగాని ఖమ్మంలో ఇంకెవ్వరైనా మమ్ములను ఏం చేయలేరు. ఎవరినైనా డబ్బులతోకొనేస్తాం. లేదా బెదిరిస్తాం. మాకు వంద కోట్ల ఆస్తి రాసిస్తేనే వెళ్ళిపోతాం అంటున్నారు. వీరిలో చిన్న కొడుకు కోడలు వారి బంధువులు తదితరులున్నారు. ది.12-09-2025న. నేను పోలీసులకు ఫిర్యాదు ఇచ్చాను. అతి దగ్గర్లోనే పోలీస్ స్టేషన్ ఉన్నది. పోలీసులు అప్పుడప్పుడు వచ్చి వారిని చూసి వెళ్ళి పోతున్నారు. కాని వారిని బయటకు వెళ్ళమని చెప్పట్లేదు. ఈ నెల పదోతేదీన వచ్చిన ఈ రౌఢీ ముఠా మా పెద్ద వియ్యంకుడి మా పెద్ద కుమారుడి నా యిండ్లల్లో దూరి చేయకూడని అఘాఇత్యాలన్నీ చేస్తున్నారు. కావున తమరి అండ ఉన్నదని చెప్పుకుని వితంతు ఒంటరి వృద్ధురాలినైన నా ఇంట్లో తిష్టవేసి నాకు సంభంధంలేని వంద కోట్ల ఆస్తి రాసివ్వమని బెదిరిస్తున్న ఈ రౌఢీ ముఠాను బయటకు పంపించి నాకు వీరి నుండి ప్రాణ హాని లేకుండా నా భర్త యొక్క దుస్థితే నాకూ రాకుండా కొంతకాలం బ్రతికేట్లు చేయగలరని మంత్రి ని కోరుతున్నాను.

# ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా 2 వసారి ఎన్నికైన బజ్జూరి రమణారెడ్డి



**ఖమ్మం ప్రతినిధి (ప్రజాబలం)** ఖమ్మం టీఎన్జీవోస్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మెయింటినెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బజ్జూరి రమణారెడ్డి ప్రధాన కార్యదర్శిగా సోమపొంగు శ్రీనివాస్ ఏకగ్రీవంగా రెండవ సారి ఎన్నికయ్యారు. శనివారం జిల్లా యూనియన్ కార్యాలయంలో జరిగిన ఎన్నికలలో టీఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు కొణిదెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాత కమిటీని రద్దుచేసి కొత్త కమిటీ ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి టౌన్ ప్రెసిడెంట్ ఎలక్షన్ ఆఫీసర్ గా బెజ్జంకి ప్రభాకరాచారి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. వివిధ మండలాల్లో గల



ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సబ్ డివిజన్ల నుంచి విరివిగా పాల్గొన్న సిబ్బంది అందరూ కలిసి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టీజీఈ జేఏసీ జనరల్ సెక్రెటరీ ఏలూరు శ్రీనివాసరావు పాల్గొని ఇరిగేషన్ ప్రాజెక్ట్ మెయింటెనెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ కి ఎలాంటి చిన్న సమస్య ఎదురైన టీజెఈ జేఏసీ ఎప్పుడు వెన్నంటే ఉంటుందని ఈ సభాముఖంగా తెలియజేశారు. అదే విధంగా సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించడం జరిగినది. నూతనంగా ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగినది. జిల్లా అధ్యక్షులు గా బజ్జూరి రమణారెడ్డి

అసోసియేట్ అధ్యక్షులు తక్కెపాండా సురేష్ ఉపాధ్యక్షులుగా దాసరి వాసు దేవరాజు ఉపాధ్యక్షులు 2 గా షర్టు వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు 3 గా గుంజలూరి ఉమ శ్రీ ప్రధాన కార్యదర్శిగా సోమపొంగు శ్రీనివాస్ సహాయ కార్యదర్శిగా ఎం నరసింహారావు సహాయ కార్యదర్శి 2 గా కె అర్జున్ సహాయ కార్యదర్శి 3 గా మహబూబి కోశాధికారిగా ఈశ్వర బహదూర్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాటి మల్లారెడ్డి పబ్లిసిటీ సెక్రటరీగా సైదులు స్పోర్ట్స్ సెక్రటరీగా భాష ఆఫీస్ సెక్రటరీగా కోసూరి సూరిబాబు జిల్లా కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్ గోరికల రాంబాబు గోగుల చార్లెస్ ఆమర్లపూడి ఆనందరావు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

# ఉచిత వైద్య శిబిరంలో వి.ఆర్ 4 సహయోగ్ సంస్థ మందుల పంపిణీ. మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు.
















**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 15 సెప్టెంబర్ 2025**వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీధర్ క్లినిక్ సమన్వయంతో మణికొండ గవర్నమెంట్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఆదివారం రోజున ఈ.ఎన్.టీ డాక్టర్ జి.వీ.ఎస్ రావు, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ శ్రీనివాస్ ఆదిత్య, ఎముకల డాక్టర్ శశీవర్ధన్, పంటి డాక్టర్ బి.శ్రీకాంత్, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ సునీత, సైక్రియాట్రిస్ట్ వినీల అన్నే, ఆక్యుపంక్చర్ డాక్టర్ మనోహర్ ల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడెను. ఇట్టి ప్రజా సంక్షేమ కార్యక్రమానికి సామాజిక సేవా తత్పరులు ఎన్.ప్రభావతి, బి.శివరామకృష్ణ వారి సంపూర్ణ మద్దతు, సేవలందించడం అభినంద నీయమణి మరియు శిబిరంనకు స్థానిక ప్రజానీకం తరలి వచ్చి పద్ధతి ప్రకారం ముందుకు సాగి దరిదాపు 700 మంది, సంబంధిత డాక్టర్ ల సలహాలు పొంది తత్పర్యంతం మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు ద్వారా ఏర్పాటు గావించిన ఉచిత మందులు గైకొనడం జరిగినదని తెలియ జేసినారు. ఈ తరుణంలో ట్రస్టు సభ్యులు దిలీప్ కక్కడ్, తబ్రేజ్ హుస్సేన్, హరి హరనాథ్ రెడ్డి, నరోత్తం సింగ్, తమ్మిశెట్టి రాజశేఖర్, మోహన్ కుమార్, సంగం శ్రీకాంత్ లతో పాటు డాక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ జాఫర్ లు శిబిరంలో భాగస్వాములై విచ్చేసిన ప్రజానీకానికి ఇతొచిత సేవలందించడం ముచ్చటగా జరిగినది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక నాయకులు కస్తూరి నరేందర్, రామకృష్ణ రెడ్డి, సంగం కిరణ్, పురుషోత్తం, సీతారాం దాస్, జితేందర్, గంగాధర్ శాస్త్రి, శ్రవణ్, కాంతారావు, విజయ లక్ష్మి, రాంబాబు, యాలల కిరణ్ మరియు వారి వారి మిత్ర బృందాలతో కలసి వైద్య శిబిరంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం కావించినారనీ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలియ పరచారు

## రెండోవ రోజు తిరుపతిలో కోనసాగుతున్న మహిళ సాధికారిక సదస్సు

తిరుపతిలో మహిళ సాధికారిక సదస్సు రెండవ రోజు కొనసాగింది. సదస్సులో లోకసభ స్పీకర్ ఓం బిర్లా,ఏపి గవర్నర్ అబ్దుల్ నజీర్, రాజ్యసభ డ్యీపూటీ చైర్మన్ హరివంష్,ఏపి అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు,డ్యీపూటి స్పీకర్ రాఘురామకృష్ణం రాజు, జాతీయ మహిళా సాధికారిక చైర్పర్సన్ పురందరేశ్వరి,ఏపి మహిళ సాధికారిక చైర్మన్ గౌరు సుచరిత రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## వివిధ శాఖాధిపతులతో మంత్రి వివేక్ సమీక్ష

మంచిర్యాల కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. జిల్లా లో యూరియా కొరత,అభివృద్ధి పనుల పై సమీక్ష జరిపారు. యూరియా కొరత సృష్టించే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. మం?త్రి మాట్లాడుతూ ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నాలు చేస్తున్న వారి పై చర్యలు తీసుకోండని అన్నారు. . ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అనే వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం ఎలా కొనసాగుతుంది క్వాలిటీ తో కడుతున్నారా లేదా అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# సింగూర్ ప్రాజెక్టుకు మళ్ళీ పెరిగిన వరద

## అప్రమత్తమైన అధికారులు



**ఆదోని నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 15 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల పరిధిలో గల సింగూర్ ప్రాజెక్టుకు, ఇన్ ఫ్లో మళ్లీ పెరుగుతోంది, ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం,29.917, టీఎంసీలు, కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో నీటి నిలువ 17.560, టీఎంసీలు,గా ఉంది, ప్రాజెక్టు ఎగువ భాగంలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులోకి వరద వచ్చి చేరుతుండడంతో ఆదివారం సాయంత్రం ఏడున్నర గంటలకు అధికారులు మూడు గేట్ల ద్వారా (8,,9,10,) గేట్లను 1,50, మీటర్ల మీర ఎత్తి దిగువకు 17277, క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు యావరేజ్ అవుట్ ఫ్లో 16525, క్యూసెక్కులుగా ఉంది, ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లైకి 80, క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 70, క్యూసెక్కులు, సింగూర్ ఎడమ కాలువకు,120, క్యూసెక్కులు ఎవపోరేషన్, 390, క్యూసెక్కులుగా ఉందని, ప్రాజెక్టు (ఏఈ) మైపాల్ రెడ్డి తెలిపారు భారీ వర్షాలతో ప్రాజెక్టులోకి వరద ఎక్కువ స్థాయిలో వచ్చి చేరుతోంది , దీంతో ప్రాజెక్టు నీటి మట్టం రోజురోజుకు పెరుగుతుండడంతో, అధికారులు నిటిని దిగువకు వెంట వెంటనే విడుదల చేస్తున్నారు, ప్రాజెక్టు (ఏ ఈ లు )( డీఈలు ) రాత్రింబవళ్లు అప్రమత్తగా ఉండి, నీటిని అంచనా వేస్తున్నారు.....

# విశ్వ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా

## పెద్దపెల్లి సత్యనారాయణ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 15:**విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మందమర్రి పట్టణంలోని నార్లపూర్ కు చెందిన పెద్దపెల్లి సత్యనారాయణని నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు. ఈసందర్భంగా పెద్దపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర సంఘంలో ప్రాతినిధ్యం కల్పించడం తనకు మరింత బాధ్యతను పెంచిందని, విశ్వ బ్రాహ్మణుల హక్కుల కొరకు పోరాడుతూ, నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తానని చెప్పారు. తనపై నమ్మకం పదవి కేటాయించిన రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్ మోహన్, ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచి ఇవ్వాలి

## ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోళన






**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 15** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందమర్రి తహసిల్దార్ కార్యాలయంను ముట్టడించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం పెన్షన్ల పెంపుదలలో విఫలమైందన్నారు. వికలాంగులకు 4 వేల నుండి 6 వేలకు పెన్షన్ పెంచుతానని, మరియు వృద్ధులకు, వితంతువులు, నేత, చేనేత కార్మికులకు 2 వేల నుండి 4 వేల రూపాయల నగదును పెన్షన్ పెంచుతానని మాట ఇచ్చిన రేవంత్ సర్కార్ మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేసారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ సంతోష్ కి మెమరండం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మందమర్రి మండల ఇంచార్జ్ జీడి సారంగం మాదిగ, మందమరి టౌన్ విహెచ్పిఎస్ అధ్యక్షులు రామ్ శ్రీను మాదిగ, మందమర్రి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అసంపల్లి శివకుమార్ మాదిగ, టౌన్ అధ్యక్షులు చిలుముల రాజ్ కుమార్ మాదిగ, కేతన్ పెల్లి టౌన్ అధ్యక్షులు రాచర్ల సరేష్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు ఆసంపల్లి అనిల్ కుమార్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి తైదల జంపన్న మాదిగ, మండల కార్యదర్శి అఖిల్ మాదిగ, సీనియర్ నాయకులు అయిందాల సది మాదిగ, రత్నం మొగిలి మాదిగ, వేల్పుల రాజారాం మాదిగ, కాంపెల్లి కుమార్ మాదిగ, రేణిగుంట్ల పోచం మాదిగ, పాలనంది జనార్ధన్ మాదిగ, బచ్చలి కిషోర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 15 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని హన్మంతుపల్లి గ్రామానికి చెందిన జెడ కిష్టయ్య అనే 36సంవత్సరాల వ్యక్తి పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు గ్రామంలో భూములను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తాడు.తను చేసే పంటల కోసం మందులను కొనుగోలు చేసాడు.మందులు కొనుగోలు పంటకు అవసరం ఉన్న దానికంటే ఎక్కువగా ఎందుకు తెచ్చావని తన రెండవ భార్య లక్ష్మి అడగగా అప్పటికే మద్యం సేవించి ఉన్న మృతునికి రెండవ భార్యకి మాటామాట పెరిగి గొడవ పడి లక్ష్మి గ్రామంలో వేరే వాళ్ళ ఇంటికి వెళ్ళింది. ఈరోజు ఉదయం ఇంటికి వచ్చే సరికి వాంతులు చేసుకోవడంతో గమనించి అడగగా రాత్రి పాటకు కొట్టే పురుగుల మందు తాగానని చెప్పగా లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యుల సూచన మేరకు మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుని అన్న జెడ లచ్చన్న పిర్యాదు మేరకు లక్షెటిపేట ఎస్సై గోపతి సురేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

# కార్మికుల సమస్యలు పట్టించుకోని ఏఐటీయూసీ




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 15:**కార్మికుల సంక్షేమం కోసం సమస్యల పరిష్కారానికి కార్మిక పక్షాన నిలబడి యాజమాన్యాలు ఒప్పించే బాధ్యతగల గుర్తింపు సంఘం ఏఐటీయూసీ స్ట్రక్చర్ సమావేశాలను బహిష్కరించి వేలాది కార్మికుల ఆశలపై నీళ్లు చల్లిందని ఐఎన్టియుసి నాయకులు ఆరోపించారు. మందమర్రి పట్టణంలోనీ ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐఎన్టీయూసీ నాయకులు మాట్లాడారు. కార్మికుల పక్షాన నిలబడి సమస్యలు పరిష్కరిస్తారని ఎన్నికల్లో మెజార్టీ కార్మికులు ఓటు వేసి ఏఐటీయూసీని గుర్తింపు సంఘంగా ఎన్నుకున్నారని రెండు సంవత్సరాలు గడిచిన ఇప్పటికీ కార్మికుల సమస్యలపై పోరాటాలు చేయకపోగా యాజమాన్యంతో చర్చలు జరపడం కానీ ఒప్పించడం కానీ ప్రయత్నమే చేయలేదని ఇటీవల యాజమాన్యంతో నిర్వహించిన స్ట్రక్చర్ సమావేశాలను బహిష్కరించిన ఏఐటియూసి యాజమాన్యం మరియు గుర్తింపు సంఘం కలిసి ఆడుతున్న డ్రామా అని అన్నారు. గుర్తింపు సంగతి సమస్యలు పరిష్కారం కావాలి తేలిపోయిందని గుర్తింపు సంఘానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే కార్మిక సంఘాలను కలుపుకొని సమావేశాలు ఏర్పాటు చేసి సింగరేణి కొత్త బావులకు టెండర్లు వేయాలని కార్మికుల సొంత ఇంటి కల నెరవేర్చాలని ఇన్కమ్ టాక్స్ మినహాయింపు సాధించాలని అన్ఫిట్ కార్మికులకు సూటబుల్ జాబులు ఇచ్చేలా యాజమాన్యాన్ని ఒప్పించాలని వారు గుర్తింపు సంఘాన్ని డిమాండ్ చేశారు లాభాల వాటా కూడా వెంటనే కార్మికులకు చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు దేవీ భూమయ్య వైస్ ప్రెసిడెంట్, కాంపెల్లి సమ్మయ్య సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్
రామ్ శెట్టి నరేందర్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ
మిట్ట సూర్యనారాయణ డిప్యూటీ జనరల్ జాయింట్ సెక్రటరీ
డి. శంకర రావు, ఆర్గనైసింగ్ సెక్రటరీ
కుక్కల ఓదేలు, ఏరియా సెక్రటరీ వై. సత్యనారాయణ, సెక్రటరీ సంగ బుచ్చయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ టి. కిష్టమోహన్ ఏరియా జాయింట్ సెక్రటరీ కొప్పుల బాబు, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ పిట్ సెక్రటీలు
కరుకూరి తిరుపతి, శనిగారపు రామయ్య,
సోగాల కన్నయ్య, నక్క బాబు, నూనె సాంబయ్య, భీమరపు సదయ్య, దేవ రమేష్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు హనుమండ్ల రాజేంద్ర ప్రసాద్, తుంగల కుమారస్వామి, మధు బాబు, సి.హెచ్ రాజకుమార్, సి.హెచ్ భాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తుంగల కుమారస్వామి, చిలుక రాజనర్సు, ఆకుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అందోల్ చెరువు నుంచి బ్యాక్ వాటర్ కు శాశ్వత పరిష్కారం

## బాజీ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 15 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** జోగిపేట పెద్ద చెరువు నుండి, అన్నాసాగర్ చెరువుకు బ్యాక్ వాటర్ రావడంతో, జోగిపేటలో ఆదివారం మున్సిపల్ పరిధిలోని 12, వ వార్డులో గల రాజరాజేశ్వర ఆలయం నుండి, మేలకుంట వరకు గల రోడ్డు పైన నీరు పడుతుండడంతో, అక్కడి శివారుకు వెళ్లే రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి, ఈ సమస్య తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు,(నాని) అక్కడి రైతులతో కలిసి వెళ్లి సందర్శించడం జరిగింది, ఈ సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులైన , రెవెన్యూ,మునిసిపల్, ఇరిగేషన్,శాఖ అధికారులతో ఆయన ఫోన్లో మాట్లాడగా, వారు వెంటలే స్పందించి, రేపు ఆ ప్రాంతానికి వచ్చి పరిశీలించి సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తామని వారు హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు, దానికి సంబంధించి అధికారులు హామీ ఇవ్వడంతో, నాని, సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో నాని, వెంబడి ఆ ప్రాంత శివారు రైతులు, కాల్వ నారాయణరెడ్డి, ఆకుల రాములు, ఆకుల నాగయ్య,మాలరవి, తదితరులు ఉన్నారు....

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## మొత్తం 185 దరఖాస్తుల రాక



**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ - 15 (ప్రజాబలం ప్రతినిధి)**ప్రజావాణి కు వచ్చే అర్జీలు సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 185 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ 61, డీఆర్డీఏ కు 44, హౌసింగ్ శాఖకు 25, ఉపాధి కల్పన కార్యాలయం, ఎస్డీసీ కార్యాలయానికి 8 చొప్పున, విద్యా శాఖ, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 6 చొప్పున, జిల్లా పౌర సరఫరాల అధికారికి 5, ఎస్పీ, జిల్లా లైబ్రరీ సెక్రటరీ, జిల్లా వైద్యాధి కారికి మూడు చొప్పున, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఈడీఎంకు రెండు చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, ఏడీ ఎస్ ఎల్ ఆర్, డీఐఈఓ, సీపీఓ, సెస్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఈఈ ఆర్ అండ్ బీ, ఎస్ఆర్ఆర్ టెంపుల్ ఈఓ వేములవాడకు ఒకటి చొప్పున వచ్చాయి.ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్టులను తలపించేలా రైల్వేస్టేషన్ల అభివృద్ధి

## మంచిర్యాలలో 26 కోట్ల రూపాయలతో అమృత్ భారత్ పనులు

## కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 :** కేంద్ర ప్రభుత్వం ఎయిర్ పోర్టులను తలపించేలా రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేపట్టిందని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో వందే భారత్ 20101 నాగ్ పూర్ – సికింద్రాబాద్ రైలు స్టాపేజీని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద, పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి, డి.ఆర్.ఎం. గోపాలకృష్ణన్,రఘు, దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి శ్రీధర్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ... రైల్వే స్టేషన్లను ఎయిర్ పోర్టులను తలపించేలా తీర్చిదిద్దడం జరుగుతుందని, మంచిర్యాలలో 26 కోట్ల రూపాయలతో అమృత్ భారత్ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.2019లో దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా150 వందే భారత్ ట్రైన్లను ప్రారంభించడం జరిగిందని,ఒక్కొక్క ట్రైన్ విలువ 130 కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్రంలో 5 వందే భారత్ ట్రైన్లను నడిపించడం జరుగుతుందని తెలిపారు.హైదరాబాద్ నుండి పూణే, హైదరాబాద్ నుండి నాందేడ్ కు వందే భారత్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.2014 ప్రణాళికలో తెలంగాణ రాష్ట్రానికి 258 కోట్లు కేటాయించడం జరిగిందని,2025 సంవత్సరంలో 5 వేల 337 కోట్ల రూపాయల రైల్వే బడ్జెట్ కేటాయించడం జరిగిందని తెలిపారు. 80 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన 40 ప్రాజెక్టులలో భాగంగా 4 వేల 300 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్ పనులు పూర్తయ్యాయని, 42 వేల కోట్ల రూపాయల వ్యయంతో పనులు కొనసాగుతున్నాయని, రాష్ట్రంలో రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఏ ప్రాంత అభివృద్ధి అయినా రైలు మార్గం,రోడ్డు మార్గం,విమాన మార్గాలతో ముడిపడి ఉంటుందని,ఆర్థిక అభివృద్ధిలో 11వ స్థానం నుండి 4వ స్థానంలో నిలిచామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి 1 లక్ష 50 వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. దేశంలో నష్టాలలో ఉన్న రైల్వే శాఖను ప్రణాళిక ప్రకారం నడిపిస్తూ లాభాలలోకి తీసుకురావడం జరిగిందని,ప్రజల అవసరాల మేరకు స్టేషన్లలో రైళ్ల నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు.3 కోట్ల 50 లక్షల రూపాయలతో మంచిర్యాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు.రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...ఈ ప్రాంతం నుండి ఉదయం వేళలో హైదరాబాద్ కు ట్రైన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,ఈ సమయంలో వందే భారత్ స్టాపేజీ ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. మంచిర్యాల నుండి భక్తులు శబరిమలై వెళ్లేందుకు కేరళ ఎక్స్ప్రెస్ రైలును మంచిర్యాలలో హాల్టింగ్ చేయాలని కోరారు.10 వేల కోట్ల రూపాయలతో రామగుండం యూరియా ప్లాంట్ రీఓపెనింగ్ చేయించడం జరిగిందని,మరొక ప్లాంట్ ఏర్పాటు చేసినట్లయితే యూరియా కొరత ఉండదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రికి కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

## –కార్పొరేట్ ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ జనరల్ మేనేజర్ ఎ. మనోహర్




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 15 :**మందమర్రి ఏరియాలోని వివిధ గనులు సాదించవలసిన బొగ్గు ఉత్పత్తి, ఓబి తొలగింపు లక్ష్యాలను కార్పొరేట్ టార్గెట్ కమిటీ నిర్ణయిస్తుందనీ కార్పొరేట్ ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ మేనేజర్ ఏ. మనోహర్ అన్నారు. సోమవారం మందమర్రిలోని జి.ఎం కార్యాలయంలో జి. ఎం ఎన్.రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జనరల్ మేనేజర్ కార్పోరేట్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ మరియు కార్పొరేట్ టార్గెట్ కమిటీ కన్వీనర్ ఎ. మనోహర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 2026–27 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను, బొగ్గు నాణ్యతను ఉత్పత్తి సాదించేందుకు అవసరమయ్యే యంత్రాలు, పని స్థలాలు, పరికరాలు, కావలసిన స్పేర్ పార్ట్ ల గురించి కూడా కమిటీ సభ్యులు కుణ్ణంగా చర్చించారు. అదేవిదంగా బొగ్గు ఉత్పత్తికి అవసరమైన భూసేకరణ, దాని కోసం ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం మొదలగు అంశాల పై చర్చించినారు. జనరల్ మేనేజర్ కార్పొరేట్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ మరియు కార్పొరేట్ టార్గెట్ కమిటీ కన్వీనర్ ఎ. మనోహర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే వచ్చే ఏడాది కూడా మందమర్రి ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ మందమర్రి ఏరియాలో ఉన్న భూగర్భ మరియు ఉపరితల గనులు తమ యొక్క ఉత్పత్తి లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధిస్తాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ సాయి బాబు, జనరల్ మేనేజర్ ఉపరితల గనులు సూర్యనారాయణ రాజు, జనరల్ మేనేజర్ భూగర్భగనులు రఘురాంరెడ్డి, జి.ఎం మార్కెటింగ్ టి.శ్రీనివాస్, ఎస్.ఓ.టు జి.ఎం విజయప్రసాద్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి, కే.కే ఓ.సీ ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, ఎస్.ఈ ఐ.ఈ.డి కిరణ్ కుమార్, ఎస్.ఈ సివిల్ రాము,కార్పొరేట్ టార్గెట్ కమిటీ సభ్యులు, డిప్యూటీ జనరల్ మేనేజర్ లు, ప్రాజెక్ట్స్ గ్రూపు గనుల ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల నియోజకవర్గంలో యూరియా కోసం బిఆర్ఎస్ ధర్నా



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 15 :** మంచిర్యాల నియోజకవర్గంలోని రైతులు యూరియా అందక ఇబ్బందులు పడుతున్నారు.కేంద్ర,
రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ తెలంగాణ మరియు మంచిర్యాల నియోజకవర్గంలోని రైతులకు యూరియా అందించాలని కోరుతూ రైతులకు మద్దతుగా లక్షెట్టిపేట మండల కేంద్రంలోని ఊట్కూర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల మాజీ శాసన సభ్యులు నడిపెల్లి దివాకర్ రావు నాయకత్వంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపాలిటీ కౌన్సిలర్స్,టిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీలు,సర్పంచ్ లు,టిఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి





**సెప్టెంబర్ 15, 2025:**చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల రాష్ట్ర సమావేశ మందిరంలో పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి. సి. పి. ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య లతో కలిసి జిల్లా అధికారులు, చెన్నూరు నియోజకవర్గ అధికారులతో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ... జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని,పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వ్యవసాయ సాగులో భాగంగా యూరియా పంపిణీ ప్రక్రియలో జాగ్రత్త వహించాలని, పట్టాదారులు, కౌలుదారులను గుర్తించి ప్రణాళిక ప్రకారం యూరియా అందించాలని తెలిపారు.వ్యవసాయ సాగుకు అవసరమైనంత యూరియా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, యూరియా పక్కదారి పట్టకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నీట మునిగి జరిగిన పంట నష్టం సంబంధిత రైతులకు పరిహారం అందించేందుకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యాంత్రికరణ భాగంగా చెన్నూరు నియోజకవర్గానికి 1 వేయి 179 యూనిట్ల వ్యవసాయ పనిముట్లు కేటాయించడం జరిగిందని,వీటి వినియోగం ద్వారా రైతులకు వ్యవసాయ సాగు సులభతరం అవుతుందని తెలిపారు.చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో సీజన్ మొత్తానికి పంట సాగుకు అవసరమైన యూరియా అందిస్తామని,రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని కలుపుతూ రహదారులు, అంతర్గత సి.సి.రోడ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని,ఈ క్రమంలో అవసరమైన అటవీశాఖ అనుమతులు పొందాలని, అనుమతుల విషయంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ప్రజా ఆరోగ్య, మున్సిపల్ శాఖల ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి నీటి సరఫరా చర్యలు చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గానికి మంజూరైన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, వైకుంఠదామాల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు.భీమారం మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం పనులు పూర్తయ్యాయని, ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టాలని, ఆసుపత్రులలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని,ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు వ్యాధుల వ్యాప్తిని నియంత్రించడంలో పాటించవలసిన జాగ్రత్తలను వివరించాలని తెలిపారు. దోమల వృద్ధిని నిరోధించడంలో భాగంగా ఆయిల్ బాల్స్, ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని చెన్నూర్, మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.

అనంతరం గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రైతులకు పనిముట్లను అందజేశారు. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన– వాటర్ షెడ్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఉత్పాదకత పెంపుదల క్రింద రాయితీతో వ్యవసాయ పరికరాలు 75 శాతం వాటర్ షెడ్ రాయితీ,25 శాతం లబ్ధిదారుని వాటా కింద అందించడం జరిగిందని తెలిపారు. జైపూర్ మండలంలోని 6 గ్రామాలకు మొదటి దశలో 597 పరికరాలు మంజూరయ్యాయని తెలిపారు.ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఆరోగ్య మహిళ – శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, వైద్యాధికారులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. సామాజిక,ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు,బస్తీ దవాఖానాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా శిబిరాలలో పరీక్షలు నిర్వహించి,అవసరమైన మందులను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో 13 రోజుల పాటు 91 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి చంద్రయ్య



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 :** ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,మంచిర్యాల రాజ్యసభ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు.నస్పూర్ మండలం తీగల్ పహాడ్ కాలనీవాసులు తమ ప్రాంతంలో దాదాపు 200 పైన ఇండ్లకు సంబంధించి రాకపోకలు జరిగే చెరువు కట్ట రోడ్డును కొందరు ధ్వంసం చేశారని,వారిపై చర్యలు తీసుకొని, రోడ్డును పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని సూర్య నగర్ కాలనీవాసులు తమ కాలనీకి నల్లా నీరు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ కొత్తూరు పల్లె గ్రామానికి చెందిన కురిసెంగ శ్రీనివాస్ తన దరఖాస్తులో మండలంలోని దేవుని గూడా గ్రామ పంచాయతీ నుండి కొందరు తప్పుడు డిపెండెంట్ సర్టిఫికెట్లు పొందారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి అట్టి ధృవపత్రాలను రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామానికి చెందిన సోయం మధుమిత తాను ఇంటర్ పూర్తి చేసి డ్రాయింగ్ టెక్నికల్ టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్నానని, లక్షెట్టిపేట గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామం బెస్తవాడకు చెందిన బోరే వెంకటేష్ తమ ప్రాంతంలో ఇళ్లలోకి మురుగునీరు,వర్షపు నీరు చేరడంతో పాటు రోడ్లపై నిలవడంతో ఇబ్బందులు పడుతున్నామని, మురుగు కాలువలపై అక్రమ కట్టడాలు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com